News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :157 | ఖమ్మం | బుధవారం, జూలై 15, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# పశ్చిమాసియా దేశాలతో భారీ పెట్టుబడులు

- వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలని నిర్ణయం
- సామాజిక మాధ్యమం ద్వారా వెల్లడించిన ట్రంప్
- 20 శాతం కార్గో టోల్ విధింపు ఉపసంహరణ
- హార్మూజ్‌లో మళ్లీ తీవ్ర స్థాయికి ఉద్రిక్తతలు
- అమెరికా ట్యాంకర్లపై ఇరాన్ భీకర దాడులు
- భారతీయుడు మృతి, పలువురికి గాయాలు
- ఇరాన్‌పై అమెరికా సైన్యం తీవ్ర ప్రతిదాడులు
- ఇరాన్ మిలిటరీ స్థావరాలు అమెరికా ధ్వంసం
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడి
- యూఎస్ కాంగ్రెస్‌కు లేఖ పంపిన ట్రంప్

న్యూఢిల్లీ,జూలై14: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హార్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే కార్గో నౌకలపై 20 శాతం టోల్ ఫీజు విధించే ప్రతిపాదన నుంచి వెనక్కి తగ్గారు. ఆ ఫీజుకు బదులుగా పశ్చిమాసియా దేశాలతో భారీ పెట్టుబడి, వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. గల్ఫ్ దేశాల నాయకులతో జరిగిన చర్చలు సానుకూలంగా సాగడంతో ఈ నిర్ణయం తీసుకున్నానని ట్రంప్ సామాజిక మాధ్యమం ద్వారా వెల్లడించారు. గల్ఫ్ దేశాలు అమెరికాలో భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టనున్నాయని ట్రంప్ పేర్కొన్నారు. అయితే ఇవి పూర్తిగా కొత్త పెట్టుబడులా? లేక గతంలో ప్రకటించిన పెట్టుబడి ప్రణాళికల కొనసాగింపా? అన్న అంశంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. అయితే ట్రంప్ ఆ ప్రకటన చేసిన

వివరాలు 2లో..



## సౌదీపై హౌతీల ప్రతీకార దాడులు

### అభా విమానాశ్రయంపై క్షిపణుల వర్షం
### హౌతీలపై దాడులకు అమెరికా మద్దతు

న్యూఢిల్లీ,జూలై14 : ఇరాన్ మద్దతున్న హౌతీలు, సౌదీ అరేబియా మధ్య మళ్లీ దాడులు, ప్రతిదాడులు ఉధృతమయ్యాయి. సనా అంతర్జాతీయ విమానాశ్రయంపై జరిగి దాడికి హౌతీలు ప్రతీకార చర్యలకు దిగాయి. సౌదీలోని అభా అంతర్జాతీయ విమానాశ్రయంపై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో ప్రాణనష్టం

వివరాలు 2లో..






వివరాలు 2లో..

## నగరంలో మరోసారి ఏసీబీ సోదాల కలకలం

### హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బచ్చు రవీందర్ నివాసంలో సోదాలు

### ఆదాయానికి మించి ఆస్తులు, బంగారం డబ్బు గుర్తింపు



హైదరాబాద్ నగరంలో మరోసారి ఏసీబీ సోదాల కలకలం రేగింది. హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బచ్చు రవీందర్ ఇల్లు, కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచి సోదాలు కొనసాగాయి. బచ్చు రవీందర్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు అయిన నేపథ్యంలో ఏసీబీ దాడులు నిర్వహిస్తోంది. అక్రమంగా ఆస్తులను కూడబెట్టినట్లు చీఫ్ ఇంజినీర్‌పై ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఏకకాలంలో 12 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలకు దిగారు. ఏసీబీ డీఎస్పీ మాజిద్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో సోదాలు కొనసాగాయి.

వివరాలు 2లో..

## బద్రీనాథ్ ఆలయ విరాళాల లెక్కింపులో అక్రమాలు

### సస్పెండ్ అయిన అధికారి ప్రమోద్ నౌటియాల్ అరెస్ట్



బద్రీనాథ్ ఆలయ విరాళాల లెక్కింపులో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసులో ఉత్తరాఖండ్ పోలీసులు బద్రీనాథ్ - కేదార్‌నాథ్ టెంపుల్ కమిటీ ఛైర్మన్ మాజీ వ్యక్తిగత సహాయకుడు , సస్పెండ్ అయిన అధికారి ప్రమోద్ నౌటియాల్‌ను అరెస్ట్ చేశారు. డెహ్రాడూన్‌లోని అతడి నివాసంలో చమోలి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారణ నిమిత్తం అతడిని బద్రీనాథ్‌కు తరలించారు. నిందితుడిని కోర్టులో

వివరాలు 2లో..

## ఆషాఢ బోనాలకు భారీగా ఏర్పాట్లు

### భక్తులకు ఇబ్బంది లేకుండా భద్రతా చర్యలు
### నగర పోలీస్ అధికారులతో సజ్జనార్ సమీక్ష

ఆషాడ బోనాల ఉత్సవాలు శాంతియుతంగా, వైభవంగా నిర్వహించడమే లక్ష్యమని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ బోనాలు.. మొదటి 15 రోజులు అత్యంత కీలకమని తెలిపారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా

వివరాలు 2లో..



## నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా

### రూ.376.25 కోట్ల విలువైన విద్యుత్ ఉప కేంద్రాలు
### ఎర్రవల్లి వద్ద రూ.155 కోట్లతో ఉప కేంద్రం నిర్మాణం
### ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉప కేంద్రాలను నిర్మిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం వడ్డేపల్లి మండలం శాంతినగర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చాపర్ లో వచ్చిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇతర

వివరాలు 2లో..

## సోషల్ మీడియాలో ఇందిరమ్మ ఇండ్ల హవా

### హోం టూర్ వీడియోల హల్ చల్
### ప్రతి పేదవాడి సొంతింటి కలను సాకారం చేస్తాం
### ఎక్స్ వేదికగా మంత్రి పొంగులేటి



ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన రోజు నుంచి గృహ ప్రవేశం వరకు తమ ఆనందాన్ని, అనుభవాలను అనేక మంది లబ్ధిదారులు యూట్యూబ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. తొలిదశలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, రెండో దశలో 2.5 లక్షల ఇండ్లు.. మూడో దశ, నాలుగో దశ, ఐదో దశ.. ఇలా ప్రతి పేదవాడి సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల రూపంలో సాకారం చేయాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేదల చిరునవ్వులే మా ప్రభుత్వానికి గొప్ప పురస్కారాలని పేర్కొన్నారు. గతంలో లాగా మభ్య పెట్టే కార్యక్రమంగా కాకుండా పేదలకు ఇళ్లను నిర్మించి ఇస్తున్నామని, అందుకు వీడియోలే సాక్ష్యమనితెలిపారు.

## ఆస్పత్రుల్లో అభివృద్ధికి కొత్త పాలసీ

### ట్రైబల్ ఏరియాల్లో ప్రభుత్వ హాస్పిటళ్ల అభివృద్ధి
### ప్రజలకు సమీపంలో వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు
### భద్రాద్రని కొత్తగూడెం జిల్లా ప్రతినిధులతో మంత్రి దామోదర సమీక్ష



భద్రాద్రి కొత్తగూడెం సహా, రాష్ట్రంలోని అన్ని ట్రైబల్ ఏరియాల్లో ప్రభుత్వ హాస్పిటళ్ల అభివృద్ధికి కొత్త పాలసీని తీసుకొస్తున్నామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఐటీడీఏల పరిధిలో ఉన్న అన్ని ఏరియా హాస్పిటల్స్‌లో, దశలవారీగా సీటీ స్కాన్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాంతాల్లో జనాభా ప్రాతిపదికన కాకుండా, ప్రజలకు సమీపంలో వైద్య సేవలు అందుబాటులో ఉండేలా దూరాన్ని బట్టి హాస్పిటళ్లను అభివృద్ధి చేస్తామని, అవసరమైన చోట కొత్త సబ్ సెంటర్లు, పీహెచ్‌సీలను మంజూరు చేస్తామన్నారు. అవసరాన్ని బట్టి ప్రస్తుతం ఉన్న పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా హాస్పిటళ్లలను

వివరాలు 2లో..

# సీకే న్యూస్ కి ఆరోగ్య ఆసుపత్రి నోటీసులు

- వాస్తవాలను తుడిచిపెట్టమని బెదిరింపులు
- ప్రజల గొంతు నొక్కేసే ప్రయత్నం
- న్యాయస్థానంలో తేల్చుకోనున్న సీకే న్యూస్
- నోటీసులు సీకే న్యూస్ కి కొత్త కాదు

నిజాల్ని నిర్భయంగా ప్రసారం చేసి ప్రజల గొంతుకై నిలిచిన సీకే న్యూస్ పై ఆరోగ్య అస్సుపత్రి యాజమాన్యం బెదిరింపులకు పాల్పదుతోంది. సదరు ఆసుపత్రిలో ఓ పెషంట్ మృతి కి సంభందించి ఉన్నదున్నట్టు బాధితుల గొంతు వినిపించింది. కథనం లో కట్టు కథలు లేవు, కాకమ్మ కథలు లేవు. ఉన్నదున్నట్టు, ఆసుపత్రి వైఫల్యాలను, కళ్ళకు కట్టినట్టు బాధితుల కథనం ప్రసారం చేసినందుకు, ఆరోగ్య ఆసుపత్రి యాజమాన్యం సదరు వీడియోలు డిలిట్ చేయమని బెడిరింపులకు తెగబడుతోంది. పేదవాడి గొంతును డిలిట్ చేయకుంటే కోటి రూపాయల కు దావా వేస్తామని నొటీస్ పంపింది. సీకే న్యూస్ ఇలాంటి నొటిసులకు భయపడే సమస్యే లేదు. న్యాయవ్యవస్తపై మాకు నమ్మకం వుంది. అనారోగ్య వ్యవస్థకు చికిత్స చేయడానికి సీకే న్యుస్ సిద్దంగా వుంది. న్యాయస్థానంలో తేల్చుకోడానికి సీకే న్యుస్ సిద్దంగానే వుంది.

"ఆ ఆసుపత్రి కి అసలు అండ ఎవరు?
పేదల బతుకుతో చెలగాటం ఆడుతున్న ప్రజా ప్రతినిధి ఎవరు ?
సీకే న్యుస్ ఇన్వెస్టిగేషన్ న్యూస్ త్వరలో...

## ప్రహసనంగా మారిన సర్ ప్రక్రియ !

ఆధార్ సక్రమంగానే ఉంటోంది. పాన్ కార్డు సక్రమంగానే ఉంటోంది. గ్యాస్ కనెక్షన్ కూడా పక్కాగా ఉంటోంది. బ్యాంక్ అకౌంట్ కూడా పక్కాగానే ఉంటోంది. ఇంటినంబర్లు, చెల్లింపులు ఇలా చెప్పుకుంటూ పోతే అన్నీ పక్కాగా ఉ ంటున్నా..ఓటు మాత్రం పక్కాగా ఉండడం లేదు. ఎఐని అడిగితే ఎలా పక్కాగా చేయవచ్చో చెబుతుంది. ఆధునిక టెక్నాలజీ ఉపయోగిస్తే పక్కాగా ఓటరు కార్డు వస్తుంది. కానీ ఎన్నికల సంఘం, కేంద్రానికి ఇవేమీ పట్టడం లేదు. పర్మినెంట్ ఓటరు కార్డు నంబర్ ఉంటే ఓటు కోసం గందరగోళం పడాల్సిన అవసరం లేదు. ప్రజలు ఎవరికి వారు తమ ఓటును పక్కాగా ఉంచుకుంటారు. ఎవరైనా అడ్రస్ మారితే మార్చుకుంటారు. ఆధార్ విషయంలో ఇదే జరుగుతోంది. కానీ ఘనత వహించిన ఎన్నికల సంఘం మాత్ర దీనిని ఓ మాయగా తయారు చేసింది. చదువుకున్న వారికి సైతం అర్థం కాని ప్రక్రియగా చేశారు. టెక్నాలజీ ఇంతగా పెరిగినా ఉపయోగించుకోవడంలో ఎన్నికల సంఘం పూర్తిగా విఫలం అయ్యిందని చెప్పాలి. తాజాగా కొనసాగుతున్న సర్ ప్రక్రియ ఓ ప్రహసనంగా మారంది. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా సాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ సర్ పక్రియ తీరు క్షేత్రస్థాయిలో ఘోరంగా తయారైంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అందరికీ ఎన్యుమరేషన్ ఫామ్‌లు పంచేసి రికార్డు సృష్టించామని అధికారులు చెప్తున్న లెకలకు, క్షేత్రస్థాయిలో ఓటర్లు ఎదురొంటున్న వాస్తవ పరిస్థితులకు అస్సలు పొంతన కుదరడం లేదు. ఎన్యుమరేషన్ ఫామ్‌ల పంపిణీ దాదాపు వందశాతం పూర్తయినట్టు రికార్డుల్లో చూపిస్తున్న ప్రాంతాల్లో కూడా కనీసం బూత్ లెవల్ అధికారులు అంటే బీఎల్‌వోలు అడుగుపెట్టలేదని ఓటర్లు చెబుతున్నారు. కొందరైతే వారెలా ఉంటారో కూడా చూసి ఉండలేదంటున్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం సోమవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 99.98 శాతం మందికి ఎన్యుమరేషన్ ఫామ్‌ల పంపిణీ పూర్తయింది. 26 జిల్లాల్లో ఎన్యుమరేషన్ ఫామ్‌ల పంపిణీ వంద శాతం పూర్తి చేశామని అధికారులు కాగితాల్లో లెకలు చూపిస్తున్నారు. ఉన్నతాధికారుల సమీక్షల్లో శభాష్ అనిపించుకోవడానికి క్షేత్రస్థాయి సిబ్బంది చూపించిన ఈ అంకెల గారడీ ఇప్పుడు ఓటర్ల పాలిట శాపంగా మారింది. అధికారులు వంద శాతం పంపిణీ అని చెప్తుంటే.. నగర, పట్టణ ప్రాంతాల ఓటర్లు మాత్రం 'మా కాలనీ, మా ఇండ్లకు అసలు బీఎల్‌వోలు వచ్చిన దాఖలాలే లేవు. మాకు అందాల్సిన ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఎటు పోయాయని ప్రశ్నిస్తున్నారు. దీని బదులు ఏ మీసేవా సెంటర్‌లో పెట్టినా హాయిగా వెళ్లి సవరణలు చేసుకునే వారమని అంటున్నారు. ముఖ్యంగా హైదరాబాద్, దాని చుట్టుపకల ఉన్న గేటెడ్ కమ్యూనిటీలు, శివారు కాలనీల్లో చాలామందికి ఫామ్‌లు అందనే లేదు. అధికారులు ఇండ్ల వద్దకు వచ్చి వివరాలు సేకరించకుండానే, ఆఫీసుల్లో కూర్చొని ఫామ్‌ల పంపిణీ అయిపోయినట్టు టిక్ మార్కులు పెట్టేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిర్ణీత గడువులోగా పక్రియ పూర్తి చేయాలనే పైఅధికారుల ఒత్తిడికి భయపడి క్షేత్రస్థాయి సిబ్బంది తూతూమంత్రంగా పని కానిచ్చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. సర్ నిబంధనల ప్రకారం బీఎల్‌ఓలు మూడుసార్లు ఓటర్ల ఇళ్లకు వెళ్లాలన్న నియమం ఉన్నా కనీసం ఒక్కసారి కూడా క నిపించకుండానే పోతున్నారు. నగరాలు, పట్టణాల్లో ని అనేక కాలనీల్లో బిఎల్‌వోలు సందర్శించిన ప్రాంతాలు వేళ్లపై లెక్కపెట్టవచ్చు. ఒక్కసారి కూడా రాని ప్రాంతాలు వందల్లో ఉంటాయి. అయినా అంతా సజావుగా సాగుతోందని ఎన్నికల కమిషన్ గొప్పగా చెప్పుకుంటోంది. ప్రజలందరి చేతుల్లో మొబైల్ ఫోన్లు ఉండి, సామాజిక మాధ్యమం నిఘా విస్తృతంగా ఉన్న నేపథ్యంలో బీఎల్‌ఓలు ఒక్కచోటే కూర్చొని ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్న దృశ్యాలు వందలు కనపడుతున్నాయి. ఇపూర్తిచేసిన ఫారాలను కూడా ఓటర్లే మళ్లీ బీఎల్‌ఓల వద్దకు వెళ్లి సమర్పించుకునే పరిస్థితే చాలా చోట్ల ఉంది. సర్ పక్రియ దరిద్రంగా సాగుతోందనడానికి ఇంతకన్నా నిదర్శనం అవసరం లేదు. గతంలో బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ప్రజలు గగ్గోలు పెడుతుంటే ..ఇక్కడ ఉన్నవారికి అదో వింతగా అనిపించింది. కానీ ఇప్పుడు మనకు అనుభం కావడంతో అసలు ఓటర్లు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రక్రియ ఇలాగే సాగితే తెలుగు రాష్ట్రాల్లో కనీసం 50 శాతం ఓట్లు గల్లంతు కావడం ఖాయం. ఆషామాషీగా ఒక వ్యక్తిని ఓటరుగా నమోదు చేయకూడదు. అలాగే తొలగించడం కూడా సరికాదు. ఆధార్ కార్డును ఓటరుగా గుర్తించేందుకు ఉపయోగ పడదని ఇప్పటికే ఇసి తేల్చి చెప్పింది. ఆధార్ కార్డు ప్రామాణికం కాదనే వాదన ఎంత లోపభూయిష్టమో అర్థం చేసుకోవాలి. నిజానికి ఓటు నమోదు, తొలగింపే ఓ ప్రహసనంగా మారడం విడ్డూరంగా ఉంది. పక్కాగా ఓటరు కార్డును తయారు చేయలేని దౌర్భాగ్యస్థితిలో ఎన్నికల సంఘం ఉ ంది. సరిహద్దులను దాటి దేశంలోకి అక్రమంగా ప్రవేశించినవాళ్లు ఆధార్ కార్డులు పొందివుంటే ..దానిని గుర్తించి ఏరివేయాలి. ఓటరు జాబితాలోచనిపోయిన వారితో పాటు రెండుచోట్ల ఓట్లున్న వారి పేర్లూ ఉన్నాయంటే అందుకు ఎన్నికల సంఘం సక్రమ నిర్వహా లోపమే కారణం. సరైన టెక్నాలజీని వాడడం లేదు. ఎన్నో ఐటి కంపెనీలు ఉన్నాయి. వారికి అప్పగిస్తే ఎలా ఓటు నమోదు చేయాలో, దానికి ఎలా పర్మినెంట్ నంబర్ ఉండాలో చెబుతారు. బిఎల్‌వోలు ఇంటింటికీ తిరగకుండా గ్రామస్థాయిలో పంచాయితీల సహకారం తీసుకోవాలి. పట్టణాల్లో వార్డుస్థాయి అధికారుల సహాయం తీసుకుంటే బాగుండేది. రకరకాల కారణాలతో కొరతలతో దాదాపు కోటిమంది 11 రకాల డాక్యుమెంట్లలో ఏదో ఒకదాన్ని సమర్పించి తమనితాము అసలైన ఓటర్లుగా నిరూపించుకోవాలి. ఈ తంతు మొత్తం తలనొప్పిగా ఉందే తప్ప సజావుగా ఓటను పదిలపర్చుకునేలా లేదు. ఇలాంటి తలనొప్పులను అధికారులు గుర్తించడం లేదు. అది ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం.

## ఆషాఢ బోనాలకు భారీగా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..

ఉండాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. మంగళవారం బంజారా హిల్స్‌లోని టీజీఐసీసీసీలో ఆషాఢ బోనాలపై ఆ శాఖ అధికారులతో సజ్జన్నార్ సమీక్ష నిర్వహించారు. ఈ బోనాలకు పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. జూలై 16 నుంచి ఆగస్టు13వ తేదీ వరకు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గోల్కొండ, బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ ఆలయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. టాస్క్‌ఫోర్స్, ర్యాపిడ్ యాక్షన్



ఫోర్స్, సిటీ ఆర్మ్‌డ్, రిజర్వ్, క్విక్ రియాక్షన్ టీమ్స్ భారీగా మోహరిస్తున్నట్లు వివరించారు. భక్తులకు సమాచారం కోసం ఆలయాల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ వివరించారు. మహిళా భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని.. అందుకోసం షీ టీమ్స్‌తో నిరంతర నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈవ్ టీజింగ్, గొలుసు దొంగతనాలు, మొబైల్ స్నాచింగ్, జేబుదొంగలపై ఉక్కుపాదం మోపనున్నట్లు చెప్పారు. గత బోనాల్లో 644 మంది ఆకతాయిలను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామని ఆయన గుర్తు చేశారు. బోనాల ఊరేగింపులు, పోతురాజుల విన్యాసాలు, ఘటాల ఊరేగింపులకు ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని వివరించారు. ఆలయాల పరిసరాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని నగర సీపీ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు.

## సౌదీపై హౌతీల ప్రతీకార దాడులు

మొదటిపేజీ తరువాయి..

జరిగినట్లు ఎలాంటి సమాచారం లేనప్పటికీ, నష్టం వివరాలను సౌదీ అరేబియా ప్రభుత్వం అధికారికంగా వెల్లడించలేదు. మరోవైపు హౌతీ తిరుగుబాటుదారులపై సైనిక చర్యలు ప్రారంభించే ముందు అమెరికాను సౌదీ మద్దతు కోరినట్లు ఓ మీడియా కథనం వెల్లడించింది. 2022 తర్వాత సౌదీ, హౌతీ మధ్య మళ్లీ ఘర్షణ తలెత్తడంపై అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతోంది.

ఇరాన్‌కు చెందిన మహాన్ ఎయిర్ విమానం హౌతీల ఆధీనంలోని సనా విమానాశ్రయంలో దిగడంతో తాజా వివాదం మొదలైంది. ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరైన హౌతీ ప్రతినిధి బృందాన్ని తీసుకొచ్చిన ఆ విమానం ద్వారా ఆయుధాలు, క్షిపణి విడిభాగాలు లేదా ఇరాన్ సైనిక సిబ్బంది తరలించే అవకాశం ఉందని సౌదీ అనుమానించినట్లు నివేదిక పేర్కొంది. అమెరికా అధికారులు మహాన్ ఎయిర్‌ను ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌తో అనుబంధం ఉన్న సంస్థగా అభివర్ణించినట్లు వెల్లడించింది. తిరుగు ప్రయాణంలో ఉన్న ఆ విమానం సనా విమానాశ్రయానికి చేరకుండా సౌదీ బలగాలు రన్‌వేపై దాడులు నిర్వహించాయి. దీంతో విమానం దారి మళ్లించి ఎర్ర సముద్ర తీరంలోని అల్ హుదైదా విమానాశ్రయంలో దిగినట్లు సమాచారం యెమెన్‌లో అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రభుత్వం కూడా ఇరాన్ విమానం యెమెన్ భూభాగాన్ని ఉ పయోగించకుండా అడ్డుకోవడానికే ఈ దాడి చేపట్టినట్లు పేర్కొంది. సనా విమానాశ్రయంపై దాడి జరిగిన కొద్ది గంటల్లోనే హౌతీలు సౌదీ అరేబియాలోని అభా విమానాశ్రయంపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు నిర్వహించారు. సౌదీ దాడులకు ప్రతీకారంగానే ఈ చర్య చేపట్టినట్లు హౌతీ ప్రతినిధులు ప్రకటించారు. హౌతీల సైనిక ప్రతినిధి యాహ్యా సరీ, సనా విమానాశ్రయంపై ఉన్న ఆంక్షలు ఎత్తివేసే వరకు సౌదీ గగనతలంలో విమానాలు నడపవద్దని ఎయిర్‌లైన్లకు హెచ్చరిక జారీ చేశారు. ఈ దురాక్రమణకు తగిన సమాధానం లేదా శిక్ష తప్పకుండా ఉంటుందని హెచ్చరించారు. రోగులు, ప్రజలను తీసుకొస్తున్న, తీసుకెళ్తున్న మానవతా విమానాలకు అడ్డుకోవడమే సనాలో జరిగిన దాడుల లక్ష్యమని ఆరోపించారు. యెమెన్‌లోని ఇరాన్ మద్దతుగల హౌతీ తిరుగుబాటుదారులపై సైనిక చర్యలు ప్రారంభించే ముందు సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతు కోరినట్లు ఓ మీడియా కథనం వెల్లడించింది. సౌదీ చేపట్టిన చర్యలకు ట్రంప్ కూడా అంగీకారం తెలిపినట్లు అమెరికా అధికారులను ఉటంకిస్తూ ఆక్సియోస్ నివేదించింది. అనంతరం సౌదీ బలగాలు హౌతీల నియంత్రణలోని ప్రాంతాలపై దాడులు ప్రారంభించాయి. ఈ పరిణామాలపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అత్యవసర సమావేశం నిర్వహించింది. యెమెన్‌తో పాటు మొత్తం పశ్చిమాసియా ప్రాంతం మరోసారి తీవ్ర ఘర్షణల దిశగా వెళ్లే ప్రమాదం ఉందని ఐరాస రాజకీయ వ్యవహారాల సహాయ ప్రధాన కార్యదర్శి ఖాలిద్ ఖియారి హెచ్చరించారు. అన్ని పక్షాలు ఐరాస ఆధ్వర్యంలో జరిగే చర్చల్లో పాల్గొని సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2014లో హౌతీలు యెమెన్ రాజధాని సనాను స్వాధీనం చేసుకోవడంతో అంతర్యుద్ధం ప్రారంభమైంది. అనంతరం ప్రభుత్వానికి మద్దతుగా 2015లో సౌదీ అరేబియా నేతృత్వంలోని కూటమి యుద్ధంలో జోక్యం చేసుకుంది. 2022లో ఐరాస మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన తర్వాత పరిస్థితులు కొంత శాంతించాయి. ఇంతకాలం పెద్దగా ఘర్షణలు జరగలేదు. అయితే తాజా దాడులతో ఇరుపక్షాల మధ్య ఉ ద్రిక్తతలు పెరిగాయి.

## పశ్చిమాసియా దేశాలతో భారీ పెట్టుబడులు



మొదటిపేజీ తరువాయి..

సమయంలోనే పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారాయి. అమెరికా బలగాలు ఇరాన్‌లోని పలు కీలక లక్ష్యాలపై దాడులు జరపగా, అందుకు ప్రతిగా ఇరాన్ అమెరికా మిత్రదేశాలు, హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగింది. దీంతో ఇటీవల కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం అమలుపై సందేహాలు నెలకొన్నాయి. ప్రపంచ ఇంధన సరఫరాలో హర్మూజ్ జలసంధికి అత్యంత కీలక స్థానం ఉంది. ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యంగా రవాణా అయ్యే ముడి చమురు, సహజ వాయువులో దాదాపు ఐదో వంతు ఈ మార్గం ద్వారానే వెళ్తుంది. యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇరాన్ నౌకలపై దాడులు, హెచ్చరికలతో ఈ మార్గంలో రాకపోకలకు అంతరాయం కలిగించింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలతో పాటు ఎరువులు, ఇతర వస్తువుల ధరలు కూడా పెరిగాయి. తాత్కాలిక ఒప్పందం ప్రకారం హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిచి నౌకల రాకపోకలను సాధారణ స్థితికి తీసుకురావాల్సి ఉంది. అయితే ఇరాన్ మళ్లీ కొన్ని వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడంతో పరిస్థితి మళ్లీ ఉద్రిక్తంగా



మారింది. అమెరికా నియంత్రణలో ఉన్న సముద్ర మార్గంలో ప్రయాణిస్తున్న నౌకలపై కూడా దాడులు జరగడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధిని అవసరమైతే బలప్రయోగంతో తెరిపిస్తామని అమెరికా హెచ్చరించింది. అయితే ఇందుకు భారీ స్థాయిలో నౌకాదళం, అవసరమైతే వేలాది మంది భూసేన అవసరమవుతుందని భద్రతా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఇరాన్ తీర ప్రాంత రక్షణ వ్యవస్థలు, క్షిపణి కేంద్రాలు, డ్రోన్ స్థావరాలు, సముద్ర సైనిక సామర్థ్యాలను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జరిగిన నష్టం వివరాలను ఇరాన్ వెంటనే వెల్లడించలేదు. వాణిజ్య నౌకలపై దాడి చేసే ఇరాన్ సామర్థ్యాన్ని తగ్గించడమే తమ లక్ష్యమని అమెరికా సైన్యం తెలిపింది. దీనికి ప్రతిగా ఇరాన్ బహ్రెయిన్, జోర్డాన్ ప్రాంతాలపై దాడులు జరిపినట్లు సమాచారం. అలాగే హోర్ముజ్ జలసంధి గుండా వెళ్తున్న మూడు ఆయిల్ ట్యాంకర్లను లక్ష్యంగా చేసుకుంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన రెండు ట్యాంకర్లలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఒక నావికుడు మృతి చెందగా, మరో ఎనిమిది మంది గాయపడినట్లు ఎమిరేట్స్ రక్షణ శాఖ ప్రకటించింది. దీనికి తగిన ప్రతిస్పందన ఇస్తామని యూఏఈ హెచ్చరించింది. ఒమన్ తీరానికి సమీపంలో ప్రయాణిస్తున్న డచ్ కంపెనీకి చెందిన ఒక ట్యాంకర్‌పైనా దాడి జరిగింది. నౌక ఇంజిన్ గదిలో మంటలు చెలరేగినా సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారని కంపెనీ వెల్లడించింది. హెచ్చరికలను పట్టించుకోకుండా ప్రయాణించిన నౌకలనే లక్ష్యంగా చేసుకున్నామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ ప్రకటించింది. ఇక బహ్రెయిన్‌లో అమెరికా ఐదో నౌకాదళ స్థావరం ఉండటంతో అక్కడ పలుమార్లు క్షిపణి హెచ్చరిక సైరన్లు మోగాయి. జోర్డాన్ వైమానిక దళం ఇరాన్ నుంచి వచ్చిన నాలుగు క్షిపణులను అడ్డుకున్నట్లు వెల్లడించింది. ఇదే సమయంలో బహ్రెయిన్, కువైట్, ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఒమన్ గల్ఫ్ గగనతలంలో విమానాల రాకపోకలపై యూరోపియన్ యూనియన్ ఏవియేషన్ సేఫ్టీ ఏజెన్సీ హెచ్చరికలు జారీ చేసింది. క్షిపణులు, డ్రోన్లు, యుద్ధ విమానాల కదలికల కారణంగా పౌర విమానాలకు తీవ్ర ప్రమాదం ఉందని పేర్కొంది. మరోవైపు అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన 60 రోజుల తాత్కాలిక ఒప్పందం భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకంగా మారింది. ఈ కాలంలో శాశ్వత ఒప్పందం కుదుర్చుకోవాలని భావించినా, తాజా పరిణామాలతో చర్చలు నిలిచిపోయే పరిస్థితి కనిపిస్తోంది. అంతేకాకుండా అమెరికా మళ్లీ ఇరాన్‌పై సముద్ర దిగ్బంధనాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించడం ఉద్రిక్తతలను మరింత పెంచింది. హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై రుసుములు విధించే అంశం కూడా వివాదాస్పదంగా మారింది. ఈ మార్గాన్ని నియంత్రించే హక్కు తమకే ఉందని ఇరాన్ చెబుతుండగా, అంతర్జాతీయ సముద్ర రవాణా స్వేచ్ఛకు విరుద్ధంగా ఎలాంటి టోల్ ఫీజులు ఉండకూడదని అమెరికా వాదిస్తోంది. ఇరు దేశాల్లో ఎవరు రుసుములు విధించినా ప్రపంచ వాణిజ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ చమురు ధర బ్యారెల్‌కు 87 డాలర్లకు పైగా చేరుకుంది. యుద్ధం గరిష్ఠ స్థాయిలో ఉన్నప్పుడు నమోదైన 120 డాలర్ల స్థాయికి ఇంకా చేరుకోకపోయినా, చమురు ధరల పెరుగుదల ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణాన్ని మరింత పెంచే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, అమెరికా-ఇరాన్ మధ్య మళ్లీ చర్చలు ప్రారంభించేందుకు పాకిస్థాన్ సహా ప్రాంతీయ దేశాలు మధ్యవర్తిత్వ ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. పూర్తి స్థాయి యుద్ధం మళ్లీ చెలరేగకుండా కాల్పుల విరమణను పునరుద్ధరించేందుకు దౌత్యపరమైన చర్చలు కొనసాగుతున్నాయని అంతర్జాతీయ వర్గాలు చెబుతున్నాయి.

కాగా ఇరాన్ సైనిక సామర్థ్యం ధ్వంసమైందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇరాన్‌పై దాడులు కొనసాగుతున్నాయని, హర్మూజ్‌కి సంబంధించిన సైనిక సామర్థ్యాన్ని నిర్వీర్యం చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇటీవల రెండు దేశాల మధ్య ఒక ఒప్పందం కుదిరినప్పటికీ, దానిని ఇరాన్ వెంటనే ఉల్లంఘించిందని ఆరోపించారు. ఇరాన్‌పై అమెరికా మళ్లీ సైనిక చర్యలు ప్రారంభించినట్లు అధికారికంగా కాంగ్రెస్‌కు తెలియజేశారు. జూలై 7 నుంచి ఇరాన్‌పై సైనిక చర్యను తిరిగి ప్రారంభించినట్లు యూఎస్ కాంగ్రెస్‌కు లేఖ పంపిన ఆయన, హర్మూజ్‌లో నౌకలపై ఇరాన్ దాడులకు నిరసనగా ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. దౌత్యపరమైన పరిష్కారాల కోసం చిత్తశుద్ధితో ప్రయత్నించి ఒప్పందం కుదుర్చుకున్నా, గతవారం ఇరాన్ మూడు నౌకలపై దాడి చేసిందని ట్రంప్ ఆరోపించారు. మరోవైపు హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే ఇతర దేశాల వాణిజ్య నౌకల నుంచి 20శాతం టోల్ వసూల్ చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కుండబద్ధలు కొట్టారు. ఇరాన్ దాడుల నుంచి నౌకలకు రక్షణ కల్పిస్తున్నందుకు గాను తాము చేస్తున్న ఖర్చులను తిరిగి వసూల్ చేసుకుంటామని తేల్చిచెప్పారు. ఓవల్ ఆఫీస్‌లో మాట్లాడిన ట్రంప్, ఇరాన్‌పై ఈ రాత్రి భీకర దాడులు చేయనున్నట్లు తెలిపారు. ఇరాన్‌ను ఇప్పటికే పూర్తిగా దెబ్బతీశామన్నారు. ఇరాన్ ఓడరేవులపై మళ్లీ దిగ్బంధనం విధిస్తున్నామని, అయితే ఇతర దేశాల నౌకల రాకపోకలకు హర్మూజ్‌లో ఏ ఇబ్బంది ఉండదని స్పష్టంచేశారు.పరిస్థితి వేగంగా మారుతోంది. మేము ఇరాన్ సైనిక శక్తిని ధ్వంసం చేశాము. వారిపై తీవ్రమైన దాడులు చేస్తున్నాము. ఇటీవల ఒక ఒప్పందం కుదిరింది, అంతా పూర్తయింది. కానీ ఆ ఒప్పందంలో తమకు నచ్చని అంశం ఏదో ఉందని గ్రహించి, వారు వెంటనే దానిని రద్దు చేసుకున్నారు. వారి ఆలోచనా విధానం వేరుగా ఉంటుంది. మేము దానిని సహించబోము. వాళ్లు (ఇరాన్) నిజంగా పిచ్చివాళ్లు. నేను ఖర్చులను తిరిగి రాబట్టాలని అనుకుంటున్నాను. ఎందుకంటే మనం ప్రపంచంలోనే సంపన్నమైన ప్రాంతానికి రక్షణ కల్పిస్తున్నాము. మనం భారీగా డబ్బు ఖర్చు చేస్తున్నాము. అందుకే మనం చేస్తున్న దానికి మనకు వారు తిరిగి చెల్లించాల్సిందే. మన సాయం పొందుతున్న దేశాల నుంచే మనం ఆ రక్షణ ఖర్చులను తిరిగి రాబట్టుకుంటున్నాం. మనకు ఎవరి అవసరం లేదు. ప్రపంచంలోని ఏ ఇతర దేశం కంటే కూడా మన దగ్గరే అత్యధిక చమురు నిల్వలున్నాయి. వెనెజువెలాను కూడా కలిపితే ప్రపంచ సరఫరాలో 50 శాతానికి పైగా చమురు మన దగ్గరే ఉంది. వారి (గల్ఫ్) చమురు మనకు అవసరం లేదు. కానీ మన మిత్ర దేశాలకు రక్షణ కల్పించే కోణంలో మనం ఇది చేస్తున్నాం. ఇందులో ఇజ్రాయెల్, సౌదీ, ఖతార్, యూఏఈ ఉ న్నాయి. మనమే వీరందరికీ రక్షణ కల్పిస్తున్నాం. ఈ రక్షణ బాధ్యతను మనం ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు.

## తెలంగాణ తెలుగు అకాడమీ నూతన డైరెక్టర్ నియామకం

మొదటిపేజీ తరువాయి..

మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలుగు భాషా పరిరక్షణ, పాఠ్యపుస్తకాల రూపకల్పనలో కీలక భూమిక పోషించే తెలుగు అకాడమీ సారధ్య బాధ్యతలను ఆచార్య భట్టు రమేష్ కు అప్పగించడం పట్ల పలువురు విద్యావేత్తలు ఆచార్యులు పరిశోధకులు గిరిజన సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆచార్య భట్టు రమేష్ కు ఉన్నత విద్యారంగంలో మూడు దశాబ్దాలకు పైగా బోధనానుభవం ఉంది. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో రెండు పర్యాయాలు రిజిస్ట్రార్‌గా అత్యుత్తమ సేవలందించారు. వీటితో పాటు జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతిగా, గిరిజన అధ్యయన శాఖ అధిపతిగా, విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యుడిగా పలు కీలక బాధ్యతలను నిర్వర్తించారు. గిరిజన సామాజిక నేపథ్యం నుండి వచ్చిన ఆచార్య రమేష్ జానపద, గిరిజన సంస్కృతుల పరిరక్షణకు విశేష కృషి చేశారు. తన కెరీర్‌లో పలు మేజర్, మైనర్ పరిశోధన ప్రాజెక్టులను చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు. అనేక అంతర్జాతీయ, జాతీయ సదస్సులలో పాల్గొని పరిశోధనా పత్రాలను సమర్పించారు. జానపద గిరిజన విజ్ఞానానికి సంబంధించి 30కి పైగా పరిశోధనా గ్రంథాలకు ఎడిటర్‌గా వ్యవహరించారు. కాగా 7 పుస్తకాలను సొంతంగా ప్రచురించారు. ÷రిజన బాలల కోసం 'బంజారా భారతి', 'బంజారా గణితం' వంటి పాఠ్యపుస్తకాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. ఆయన పర్యవేక్షణలో పలువురు పరిశోధకులు ఎంఫిల్, పిహెచ్.డి పట్టాలను అందుకున్నారు.

## ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ ఎంపిక


మొదటిపేజీ తరువాయి..

మన్సుక్ మాండవియాను రాష్ట్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి , రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిలు కలిసి ధన్యవాదములు తెలిపారు. 2026లో నిర్వహించనున్న 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణను ప్రకటించిన అనంతరం హైదరాబాద్ కు వచ్చిన కేంద్రమంత్రి మన్సుక్ మాండవియను మంత్రి వాకిటి శ్రీహరి కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కేంద్రం ప్రోత్సాహంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను క్రీడారంగంలో అగ్రగామిగా నిలుపుతామని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేసారు.

## బద్రీనాథ్ ఆలయ విరాళాల లెక్కింపులో అక్రమాలు

మొదటిపేజీ తరువాయి..

హాజరుపర్చి పోలీసు కస్టడీ కోరనున్నట్లు అధికారులు తెలిపారు. జులై 2వ తేదీన ఆలయ కానుకల లెక్కింపు సమయంలో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు, ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు విచారణ ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీ పరిశీలనలో ప్రమోద్ నౌటియాల్ నగదు లెక్కింపు గది నుంచి తన వ్యక్తిగత కార్యాలయానికి పలుమార్లు వెళ్లినట్లు గుర్తించారు. ఈ కేసు విచారణలో రూ.500, రూ.100 నోట్ల కట్టలు, బంగారు, వెండి నాణెళిలు, శాలిగ్రామ శిలలను దాచిపెట్టినట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి. ఆలయ విరాళాల నిర్వహణకు సంబంధించిన నిబంధనలను, పద్ధతులను పూర్తిగా ఉ ల్లంఘించినట్లు ః౯ఃఅ అంతర్గత నివేదికలో కూడా ప్రాథమికంగా పేర్కొంది. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ క్రమంలోనే గర్వాల్ డివిజనల్ కమిషనర్ నేతృత్వంలో ముగ్గురు సభ్యులతో ఉన్నతస్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేసి పూర్తిస్థాయి దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా, కేదార్‌నాథ్ ఆలయ నిధుల వినియోగంలోనూ అక్రమాలు వెలుగుచూశాయి. వీఐపీల వసతి, భోజనాల పేరిట నిబంధనలకు విరుద్ధంగా నిధులు విడుదల చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ వ్యవహారంలో మాజీ మేనేజర్, ఇన్‌చార్జ్ అధికారి, మాజీ సీఈఓలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆదేశించింది. మరోవైపు తన సస్పెన్షన్, ఎఫ్ఐఆర్‌ను సవాల్ చేస్తూ ప్రమోద్ నౌటియాల్ ఉత్తరాఖండ్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ జులై 16వ తేదీన జరగనుంది.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఇచ్చోడ ఎక్సైజ్ సిఐ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది



సీ కే న్యూస్ ఇచోడ మండల పరిధిలోని అడిగామ గ్రామపంచాయతీ పరిధిలోని వైన్ షాపులలో మద్యం కల్తీ జరుగుతోంది. దీని వలన అమాయక ప్రజలు అనారోగ్యానికి గురై పిట్టల లెక్క రాలిపోతున్నారు. దీన్ని అరికట్టడంలో ఎక్సైజ్ శాఖ అధికారులు పూర్తిగా విఫలమ తున్నారు. మరియు అదేవిధంగా ఇచ్చోడ పట్టణంలోని బెల్టు షాపులను తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం. గుడి అనక బడి అనకా ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేశారు. పొద్దున 4 5 గంటల నుండి అవి తెరిచి ఉండడం వల్ల ప్రజలు వాటికి ఆకర్షితులై పొద్దున్నుంచి మధ్య సేవించి అనారోగ్యానికి రవుతున్నారు. కాబట్టి వీటిని కూడా తొలగించాలి అని ఎక్సైజ్ సిఐ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దుబ్బాక సుభాష్. సిరిసిల్ల భూమయ్య కాసిపాక విష్ణు కళ్ళే పెల్లిరాజు కొల్లూరి గంగయ్య జుట్టు మల్లేష్ మోదుగు శ్రీను ఆరెపల్లి రవి జన్నారపు సాయి. చిట్టి రవి మచ్చ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బోథ్‌లో ఘనంగా ప్రారంభమైన 'బాల అమృతం -- తొలి ముద్ద' కార్యక్రమం



బోథ్, సీ కే న్యూస్ జూలై 14: చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించి ఆరోగ్యవంతమైన భావితరాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "బాల అమృతం -- తొలి ముద్ద" కార్యక్రమాన్ని బోథ్ మండల కేంద్రంలోని సాయినగర్ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ఘనంగా ప్రారంభించారు.

స్థానిక ఐసీడీఎస్ సీడీపీవో నర్సమ్మ, బోథ్ గ్రామ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, ఏఎంసీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, బోథ్ మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మెరుగు భోజన్న, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కుర్మే మహేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు చిన్నారులకు ఉప్మాతో తొలి ముద్ద తినిపించి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు పోషకాహారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన పోషకాహారాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల శారీరక, మానసిక వికాసానికి అవసరమైన సమతుల్య ఆహారాన్ని అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించి ప్రభుత్వం అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ మోనికా, అంగన్వాడీ టీచర్లు లలిత, భూలక్ష్మి, శాకుంతల, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు నరసింహ దాస్, బిట్లింగ్ గిరీష్, సన్నీ రెడ్డి, అబ్రార్ తదితరులు పాల్గొన్నారు.

## ూ×= ప్రక్రియను పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- దీూా లో జాగ్రత్తగా వ్యవహరించి ఓట్లు పరిశీలించాలి
- ఏ ఒక్క ఓటు పోకుండా చూడాలి
- ప్రజలకు సహకరిస్తూ, ఐక్యతతో ఫారం గురించి వివరించాలి



సీ కే న్యూస్ బోథ్ మండల కేంద్రంలో జరుగుతున్న ూ×= ప్రక్రియ కార్యక్రమాన్ని మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అకస్మాత్తుగా పరిశీలించారు. ఈ సందర్భంగా దీూా ల ఫైళ్లను, ఫారంలను పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. తహశీల్దార్, ఎంపిడివో మరియు దీూా లతో మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవగాహన కల్పించాలని, ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న ఓటర్లకు సమాచారం అందించి వారి ప్రక్రియ సైతం పూర్తి చేసేలా బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. డబుల్ ఓట్లను గుర్తించి నిజమైన ఓటర్లకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, సర్పంచ్ రవీందర్, బాబులాల్, విడిసి చైర్మన్ పోతన్న, ఎలుక రాజు, మల్లెపూల సుభాష్, రమణ గౌడ్, అల్లకొండ ప్రశాంత్, రఫీ, సంజీవ్, బాపురెడ్డి, వినయ్, ఇఫ్తేకార్, గోపాల్, సందీప్, ఉప సర్పంచ్ మామిడి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియలను వేగవంతం చేయాలి...

- విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ అంకిత్
- చంద్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 14, జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం చంద్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తిప్పనపల్లి గ్రామంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్‌కు సంబంధించిన భూసేకరణ సర్వే పనులు, మద్దుకూరు గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ, అనంతరం చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూసేకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియలను నిర్ణీత గడువులో పూర్తి చేయడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, క్రీడలకు అవసరమైన ప్రోత్సాహం అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

ముందుగా తిప్పనపల్లి గ్రామంలో కొనసాగుతున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్‌కు సంబంధించిన భూసేకరణ సర్వే పనులను పరిశీలించారు. సర్వే పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తిప్పనపల్లి గ్రామ పరిధిలో మొత్తం 70 ఎకరాల భూమికి సర్వే నిర్వహించాల్సి ఉండగా, ప్రతిరోజూ సుమారు 15 ఎకరాల మేర సర్వే చేపడుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన సర్వేను ప్రణాళికాబద్ధంగా చేపట్టి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి భూ యజమానికి సంబంధించిన వివరాలతో పాటు బోర్లు, సాగులో ఉన్న పంటలు, ఆయిల్ పామ్ తోటలు, ఇతర శాశ్వత ఆస్తుల వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

అనంతరం మద్దుకూరు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, డిజిటలైజేషన్, రికార్డుల నిర్వహణను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 65 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని అధికారులు వివరించగా, మిగిలిన ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా డిజిటలైజేషన్ చేపట్టాలని సూచించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.

చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న సాంబార్ పలుచగా ఉండటాన్ని గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, పరిశుభ్రత, నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.

విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి, యూనిఫాంల పంపిణీపై ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి విద్యార్థి వాలీబాల్, కబడ్డీ వంటి క్రీడల్లో పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. పాఠశాలల్లో నాణ్యమైన విద్య, పోషకాహారం, అవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో కొత్తగూడెం ఆర్డీవో మధు, చంద్రుగొండ తహసీల్దార్ జగదీశ్వరరావు, ఎంపీడీవో అశోక్, ఇరిగేషన్ శాఖ అధికారులు, సర్వే అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అద్భుత లక్ష్మీ తాయారు తిరునక్షత్ర మహోత్సవం

- భక్తి పారవశ్యంలో ఘనంగా నిర్వహణ
- 108 కలశాభిషేకం.. లక్ష్మీ హోమం.. అన్నప్రసాద వితరణలో పాల్గొన్న భక్తజనం



జఖ న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జులై 14 2026: ఏన్కూరు మండలంలోని నాచారం గ్రామం--రేపల్లెవాడ గ్రామాల మధ్య వీరభద్రస్వామి గుట్టపై వెలసిన శ్రీ శ్రీ శ్రీ అద్భుత వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో కొలువై ఉన్న శ్రీ అద్భుత లక్ష్మీ తాయారు అమ్మవారి 24వ తిరునక్షత్ర మహోత్సవం మంగళవారం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, కలశ ఆవాహనం నిర్వహించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం మూలమూర్తికి 108 కలశాలతో అభిషేకం నిర్వహించారు. తరువాత అమ్మవారికి నూతన వస్త్ర సమర్పణ, విశేష అలంకారం నిర్వహించగా ఆలయ ప్రాంగణం భక్తిమయ వాతావరణంతో కళకళలాడింది.

అనంతరం వేదోక్తంగా లక్ష్మీ హోమం నిర్వహించి లోకక్షేమం, సర్వజన సుఖశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మధ్యాహ్నం మహానైవేద్యం, మంగళాశాసనం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో చిన్నా, పెద్దా తేడా లేకుండా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడంతో పాటు కుటుంబ సౌఖ్యం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. ఆలయ అర్చకులు భక్తులకు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఈ మహోత్సవాన్ని దేవాదాయ శాఖ నిర్వహణ అధికారి ఎస్.వి.డి. ప్రసాద్ పర్యవేక్షించగా, ఆలయ అర్చకులు, సిబ్బంది, సేవా స్వచ్ఛంద కార్యకర్తలు సమన్వయంతో ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. భక్తుల విశేష ఆదరణ మధ్య శ్రీ అద్భుత లక్ష్మీ తాయారు అమ్మవారి 24వ తిరునక్షత్ర మహోత్సవం విజయవంతంగా ముగిసింది.



సీ కే న్యూస్ జూలై 14:బజార్హత్నూర్ మండలం అదిలాబాద్ జిల్లా: భారత ప్రభుత్వం చేపడుతున్న ూ×= ప్రత్యేక ఓటర్ల జాబితాను. బజార్ హథ్నూర్ మండలంలో బలంపూర్, పూతాయికే ,చందు నాయక్ తండ, మాన్కాపూర్ లో 100% పూర్తి చేశారు. దీూా భాగ్యరేఖ, అనిల్, పోయాం పుష్పలత,సల్మాన్లు విజయవంతంగా సర్ కార్యక్రమాన్ని నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతంగా నమోదు చేసినందుకు బజార్ హథ్నూర్ ఎమ్మార్వో శ్యాంసుందర్ గారు, డిప్యూటీ తహసీల్దార్ హీరలాల్, బిఎల్ఓ లకి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నూర్ సింగ్, =× మహేందర్ ÷ూా పోచన్న ,స్రవంతి మండల ఇబ్బంది, సర్పంచ్ మాధవి జైతు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిఆర్సి అమలు చేయకపోతే ఉద్యమిస్తాం



సికె న్యూస్ ప్రతినిధి కూసుమంచి : తెలంగాణ రెండవ పిఆర్సి తక్షణ అమలు కోసం ఉద్యమిస్తామని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం మండలంలో వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వం క్యాంపైన్ నిర్వహించి , ఆయా పాఠశాలల వద్ద జిల్లా కార్యదర్శి మండవ నర్సయ్యతో కలిసి ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలైనా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం కనబరుస్తుందని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన విధంగా పిఆర్సీ ఇవ్వటంలో, డిఎలు మంజూరు చేయడంలో, నూతన పెన్షన్ విధానం రద్దు చేయడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57ను రాష్ట్రంలో అమలుచేసి 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం కనపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ, ఆశ్రమ , గురుకుల పాఠశాలల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను శ్రమ దోపిడీకి గురిచేస్తూ అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని, మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ క్యాంపైన్ లో టీఎస్ యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసరావు, రాజు, వీరబాబు, జుబేదాబేగం, యాదగిరి, చారి, పాషా తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని మండలంలో 82 మంది లబ్ధిదారులకు రూ.2.54 కోట్ల.

### (రెండు కోట్లు యాభై నాలుగు లక్షల నలభై ఐదు వేల రూపాయలు ) సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) ద్వారా చింతకాని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 82 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 2,54,45,000 (రెండు కోట్లు యాభై నాలుగు లక్షల నలభై ఐదు వేల రూపాయలు ) విలువైన చెక్కులను మంగళవారం వివిధ గ్రామ శాఖ అధ్యక్షుల, ద్వారా లబ్ధిదారులకు అందజేశామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ తెలిపారు .

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరైన ఈ చెక్కులను చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్ లబ్ధిదారులకు అందజేశారులి. ఈ సందర్భంగా అనంతసాగర్ గ్రామానికి చెందిన జానపాటి ఆదినారాయణ, అన్నం ఉపేందర్‌రావులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా.కన్నెబోయిన గోపి యాదవ్ మాట్లాడుతూ, వైద్య చికిత్సలు, ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప ఆసరాగా నిలుస్తోందని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వేగంగా సహాయం అందించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సహాయం చేరేలా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అనంతసాగర్ గ్రామ సర్పంచ్ జెడ ప్రమీల, జోన్ ఇన్‌చార్జిలు ఆలస్యం బసవయ్య, ఎస్కే కాసిం, కాంగ్రెస్ నాయకులు సింగారపు రవి, జెడ సుధాకర్, చల్లా అచ్చయ్య, నల్లపు కనకరాజు, తన్నీరు రవి, కాకర్ల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో ఖమ్మం ప్రభుత్వాస్పత్రి...

- ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిని 1000 పడకలు పెంచాలి
- ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరావు
- ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలపై సిపిఎం సర్వే...




**సి కె న్యూస్ ప్రతినిది** సమస్యల వలయంలో ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రి కొటమిట్లాడుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరావు ఆరోపించారు. మంగళవారం

సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి లో సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు .ఈ సర్వేలో అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి . ఈ సర్వేలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకి ఒకే ఒక ఆసుపత్రి ప్రభుత్వ ఆసుపత్రి ఉందని ,ఈ ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లా నుండి కాకుండా ఆంధ్రప్రదేశ్, చత్తీస్గడ్, తెలంగాణ నుండి వేల సంఖ్యలో వైద్యం చేయించుకోవడానికి రోగులు వస్తున్నారని, వైద్య సదుపాయాలు సరిగా లేవని అన్నారు. ఓపీలో నిలబడి చీటీ రాయించుకోవాలని, చీటీ రాయించుకోవడానికి లైన్లో సరిపోక జనం కిక్కిరిసిపోతున్నారని అన్నారు . వెంటనే ఒపీ సెంటర్ ని పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మందుల తీసుకునే కౌంటర్ దగ్గర కూడా జనాలు చాలామంది నిలబడి ఉంటున్నారని, మందులు కౌంటర్ ను కూడా మరొకటి పెంచాలని అన్నారు. 575 పడకల ఉన్న ఈ ఆసుపత్రిని వేయి పడకలుగా పెంచి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చాలన్నారు. అంతేకాకుండా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తగ్గట్టుగా కాంట్రాక్ట్ డాక్టర్లు కాకుండా రెగ్యులర్ డాక్టర్లను నియమించాలన్నారు. అంతేకాకుండా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో గైనకాలజిస్ట కొరత తీవ్రంగా ఉందని, వెంటనే డాక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి భవన నిర్మాణాల కోసం 300 కోట్లు మంజూరు చేయాలని అన్నారు. ఇప్పటికే నిర్మించిన కొత్త భవనాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. ఇప్పుడు ఉన్న పాత ఆస్పత్రిలోనే ఓపీలను సౌకర్యవంతమైన విధిగా మార్చడానికి ఇప్పటికే సుమారు 20 కోట్లు మంజూరు అయి ఉన్నాయని, అంతేకాకుండా పాత ఆస్పత్రిని రికన్సెప్ట్ చేసి రోగులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యవంతంగా నిర్మించాలన్నారు. ఇప్పటికే 6 కోట్లకు మంజూరైన ఎమ్మారై ని ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా కోట్లాది రూపాయల ఖర్చుపెట్టి మూలన పడేసిన స్కానింగ్ సెంటర్ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎమ్మారై, స్కానింగ్ లేకపోవడం వల్ల నిరుపేదలు పరీక్షలు చేయించుకోవాలంటే వేల రూపాయల ఖర్చు అవుతున్నాయని దీంతో పేదలు ఎవరి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వాటికి మరమ్మత్తులు చేసి ఉపయోగంలోకి తేవాలని కోరారు. ఆస్పత్రిలో రెగ్యులర్ గుండె సంబంధిత వ్యాధి వైద్యులు లేరని, వెంటనే రెగ్యులర్ డాక్టర్ని నియమించాలని అన్నారు. ఆస్పత్రిలో సిబ్బంది కూడా తగినంత మంది లేరని అన్నారు. శానిటేషన్ , పారిశుద్ధ కార్మికులు తగినంత మంది లేరని, తగినంత మందిని పెంచాలని అన్నారు. ఉన్న వారికి కూడా మూడు నెలలు ఆరు నెలలు పాటు జీతాలు సరిగా ఇవ్వకపోవడంతో వారు మధ్య మధ్యలో సమ్మెలు చేస్తుండడంతో పారిశుద్ధ సమస్య తీవ్రమవుతుందన్నారు. కార్మికులను కూడా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా సదరన్ క్యాంపు లో కూడా సౌకర్యాలు లేకపోవడంతో దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా క్యాంపులు కూడా పెంచాలని కోరారు. అలాగే కాళ్లు విరిగిన చేతులు విరిగిన ఆర్థోపెడిక్ సంబంధించి ఎక్స్ రేలు తీసి వెంటనే ఇవ్వాలని , ఎక్స్రే దగ్గర కనీసం మూడు నాలుగు గంటలు పడుతుందని, దీనివల్ల ప్రజలకి ఇబ్బంది అవుతుందని, రోగులకు ఆలస్యం కాకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు అలాగే రక్త పరీక్షలు దగ్గర కూడా చాలా ఆలస్యం అవుతుందని ,పరీక్షలు కూడా సుమారు మూడు నాలుగు గంటలు పడుతుందని రిపోర్టు త్వరగా వచ్చే విధంగా చూడాలన్నారు . ఆసుపత్రిలో రోగులందరికీ నాణ్యమైన భోజనాన్ని పెట్టాలని, వారానికి ఒకసారి నాన్ వెజ్ కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రోగులకు మందులన్నీ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొంతమందికి ఈ మందులు దొరకవు బయట తెచ్చుకోండి అని చెప్పి చిట్టీలు రాస్తున్నారని ఆరోపించారు .అన్ని జబ్బులకు మందులు ఆసుపత్రిలోని ఇవ్వాలని ఆయన అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నరేందర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు యర్రా శ్రీనువాసురావు, బండారు రమేష్, ఎంఏ జాబ్బర్, ఎస్కే మీరా సాహిబ్, టి విష్ణు, పి రమ్య, మెరుగు రమణా, ప్రవీణ్, మధు, ఎస్కే నాగులు మీరా, బోడపట్ల సుదర్శన్, వజేనేపల్లి శ్రీనువాసురావు, పి నాగసులోచన, ఎస్కే ఇమామ్, అమరావతి, కూరపాటి శ్రీను , బాగం అజితా, రాజు, సదానందం, కుటుంబరావు, పోతురాజు వెంకట్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- ఏఐయస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రామావత్ శోభన్ బాబు



**సూర్యాపేట జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** తెలంగాణ రాష్ట్రంలో అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రామావత్ శోభన్ బాబు నాయక్ అన్నారు హైదరాబాద్ బేగం బజార్ పోలీస్ స్టేషన్ నందు జిల్లా సహాయ కార్యదర్శిని రమావత్ శోభన్ బాబును అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు ప్రజా ప్రభుత్వమని చెప్పి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల పట్ల అనేకమైన అక్రమాలు చేస్తూ ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ తదితరా అంశాలపై విద్యార్థులకు మోసం చేస్తున్నారని వారు అన్నారు తక్షణమే విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారికి న్యాయం చేయాలని వారు ప్రత్యేకంగా విన్నవించారు లాటీల లోటాలతో అరెస్టుల పేరుతో ఉద్యమాన్ని ఆపలేరని రేవంత్ రెడ్డి సర్కారీ నిలదీసిన ఏఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర నాయకులు వారిని అరెస్టు చేసి నారు అని వారు అన్నారు

## అయిజ మండలం మేడికొండ వద్ద కారు బోల్తా -- ఇద్దరు గద్వాల వాసులు మృతి



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**అయిజ: జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం మేడికొండ గ్రామ సమీపంలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంత్రాలయం నుండి గద్వాల్ వస్తున్న స్విఫ్ట్ కారు అదుపుతప్పి బోల్తా పడింది.
ఈ ప్రమాదంలో గద్వాల ప్రాంతానికి చెందిన శివ, రంగ స్వామి అనే ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ప్రయాణిస్తున్న మరో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బీరంగూడ గుట్టలో నేటి నుంచి వారాహి గుప్త నవరాత్రుల వైభవం

- జూలై 23 వరకు ప్రత్యేక పూజలు..
- భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ పిలుపు



**పటాన్చెరు,జూలై 14(సికే న్యూస్ ప్రతినిధి):**సంగారెడ్డి జిల్లా బీరంగూడ గుట్టలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో జులై 15 నుండి 23 వరకు వారాహి గుప్త నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ తెలిపారు.
ఉత్సవాల తొలి రోజు సాయంత్రం 5 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని, అనంతరం ప్రతిరోజూ శ్రీ వారాహి అమ్మవారికి విశేష పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేపట్టనున్నట్లు చెప్పారు.
శ్రీ వారాహి అమ్మవారి అనుగ్రహం పొందేందుకు భక్తులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.
ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, ఇటీవల ఆరుద్ర నక్షత్రం సోమవారంతో కలిసిరావడంతో ఆలయానికి ఎన్నడూ లేని విధంగా భక్తులు భారీగా తరలివచ్చారని తెలిపారు. భక్తులు సమర్పించిన అన్నదానం, అభిషేకం టికెట్ల ద్వారా రూ.5.19 లక్షల ఆదాయం సమకూరిందని వెల్లడించారు.
భక్తులు అందించిన విరాళాలను పూర్తిగా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకే వినియోగిస్తామని స్పష్టం చేసిన ఆయన, ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి భక్తుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు ఆశీర్వాద సభ రైతులకు ఒరిగిందేమిటి -- బీఆర్ఎస్ ప్రశ్న

- కాంగ్రెస్ సభగా మార్చి రైతులను మోసం చేశారు..
- ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైంది: బీఆర్ఎస్ విమర్శ...
- దళిత బంధు, రైతు భరోసా పథకాలను నిలిపివేసి ప్రజలను మోసం చేస్తున్నారు ...
- ఎస్ఐఆర్ కార్యక్రమంపై గ్రామాల వారీగా సమీక్ష.. ప్రతి ఓటును క్షుణ్ణంగా పరిశీలించాలి ..
- మధిర నియోజకవర్గం ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని : చింతకాని మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి దేవాలయ ప్రాంగణంలో మాజీ చైర్మన్ దమ్మాలిపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మధిర నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆయన ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ) కార్యక్రమంపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ అధినేత కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామానికి బీఎల్ఏలను నియమించామని తెలిపారు. గ్రామాల వారీగా ఎస్ఐఆర్ పురోగతిని సమీక్షించి, ప్రతి ఓటును క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి తప్పులు జరగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని బీఎల్ఏలకు సూచించారు.
అనంతరం మాట్లాడుతూ, ఇటీవల నిర్వహించిన రైతు ఆశీర్వాద సభ రైతులకు ఉపయోగపడే సభ కాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రచార సభగా మారిందని ఆరోపించారు. సభలో రైతుల సమస్యలు, ఆరు గ్యారంటీల అమలు, రైతు భరోసా, మహిళలకు ఆర్థిక సాయం, పెన్షన్ల పెంపు వంటి అంశాలపై స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు.
రాష్ట్రంలో రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ, ఆ సమస్యపై సభలో ఎలాంటి ప్రకటన చేయలేదని అన్నారు. అలాగే విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు, దళిత బంధు అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.
కేసీఆర్ హయాంలో చింతకాని మండలంలోని 340 దళిత కుటుంబాలకు దళిత బంధు అందించగా, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని పేర్కొన్నారు. రైతు ఆశీర్వాద సభ నిర్వహణ కోసం భారీగా ప్రజాధనాన్ని ఖర్చు చేయడం కంటే ఆ నిధులను రైతుల సంక్షేమం, పెండింగ్ దళిత బంధు లబ్ధిదారుల కోసం వినియోగించి ఉంటే మరింత ప్రయోజనం ఉండేదని అభిప్రాయపడ్డారు.
ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రచార కార్యక్రమాలకే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, తగిన సమయంలో తగిన తీర్పు ఇస్తారని లింగాల కమల్‌రాజు వ్యాఖ్యానించారు.
సమావేశంలో మండల పార్టీ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం లచ్చగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ గురజాల హనుమంతరావును లింగాల కమల్‌రాజు పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు,మంకేన రమేష్, వంకాయపాటి లచ్చయ్య,బొడ్డు వెంకటరామారావు ,పొనుగోటి రత్నాకర్ ,గడ్డం శ్రీనివాసరావు పిన్నెల్లి శీనివాస్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, పరిశుద్ధరావు,బండి రామారావు తునికి పాటి పూర్ణయ్య ,మాజీ సర్పంచ్ తిరుపతి కొండలు స్వామినేని బాబురావు జరగబోయన కృష్ణ చెవల వెంకటప్రసాద్ నన్నక నరసింహారావు బండి కిషోర్ మరీదు లక్ష్మీనారాయణ షేక్ మీరా సాబ్ , తిరుపతి చలమయ్యఆకుల చంద్రయ్య కొదమూరు ఉప సర్పంచ్ చిట్టి మొదల రాంబాబు పల్లనీడు కొండలు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి సర్వసభ సమావేశం నిర్వహించాలి



**– గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్‌కు మెజారిటీ వార్డు సభ్యుల వినతి**

**పటాన్చెరు(గుమ్మడిదల), జులై 14(సీకే న్యూస్ ప్రతినిధి):**గుమ్మడిదల మున్సిపాలిటీలో ఈ నెల 10న నిర్వహించిన సర్వసభ సమావేశాన్ని మరోసారి నిర్వహించాలని మెజారిటీ వార్డు సభ్యులు మున్సిపల్ కమిషనర్ దశరథకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జూలై 10న జరిగిన సర్వసభ సమావేశంలో పూర్తి మెజారిటీ సభ్యులు హాజరుకాకుండానే ఒకటి బై మూడవ వంతు సభ్యులతో పలు తీర్మానాలు ఆమోదించారని పేర్కొన్నారు. ఆ తీర్మానాలకు సంబంధించిన పూర్తి వివరాలను అన్ని వార్డు సభ్యులకు తెలియజేస్తూ, నిబంధనలకు అనుగుణంగా మరోసారి సర్వసభ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు నరేందర్ రెడ్డి, రాజశేఖర్, మురళి, చక్రపాణి, రాజిరెడ్డి, సంజీవరెడ్డి, జైపాల్ రెడ్డి, కిషన్, విజయలక్ష్మి, సోనీ, వరలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణకు అధునాతన ఆవిష్కరణలే భవిష్యత్

- గీతం చర్చాగోష్ఠిలో స్వదేశీ, విదేశీ శాస్త్రవేత్తల అభిప్రాయం



**పటాన్చెరు,జూలై 14(సీకే న్యూస్):**ప్రపంచ ఆరోగ్య సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే అధునాతన పదార్థాల అభివృద్ధి, నూతన ఔషధాల ఆవిష్కరణకు రసాయన, జీవశాస్త్రాల సమన్వయం ఎంతో కీలకమని స్వదేశీ, విదేశీ పరిశ్రమ నిపుణులు పేర్కొన్నారు.
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'పదార్థాల నుంచి ఔషధాల వరకు: రసాయన, జీవశాస్త్రాల పాత్ర' అనే అంశంపై మంగళవారం నిర్వహించిన ఒకరోజు చర్చాగోష్ఠిలో ప్రముఖ శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి పారిస్‌లోని రెన్నెస్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త ప్రొఫెసర్ రెన్ గ్రే, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ చాడ రాజిరెడ్డి విశిష్ట అతిథులుగా హాజరై ప్రపంచ ఆరోగ్య సమస్యల పరిష్కారంలో రసాయన, జీవశాస్త్రాల కీలక పాత్రను వివరించారు.
ప్రొఫెసర్ రెన్ గ్రే మాట్లాడుతూ, నూతన కైనేస్ ఇన్హిబిటర్ల అభివృద్ధి, ఔషధ రసాయన శాస్త్రంలో సుస్థిరతపై ప్రసంగించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 ఎఫ్‌డీఏ ఆమోదిత ప్రోటీన్ కైనేస్ ఇన్హిబిటర్లు అందుబాటులో ఉండగా, వాటిలో సుమారు 85 శాతం క్యాన్సర్ చికిత్సలో ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. మరో 400కుపైగా కైనేస్ ఇన్హిబిటర్లు క్లినికల్ అభివృద్ధి దశలో ఉన్నాయని వెల్లడించారు.
గీతం విశిష్ట ఆచార్యుడు, డీఎస్టీ మాజీ కార్యదర్శి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, శాస్త్రీయ ఆవిష్కరణలను సమాజానికి ఉపయోగపడే విధంగా మలచాలంటే రసాయన, జీవశాస్త్రాలతో పాటు పదార్థ విజ్ఞానశాస్త్రాల మధ్య అంతర్ విభాగ సహకారం మరింత బలోపేతం కావాలని సూచించారు.
గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం. రెజా మాట్లాడుతూ, అత్యాధునిక పరిశోధనలకు ప్రోత్సాహం అందించేందుకు, శాస్త్రీయ పరస్పర చర్యలకు వేదికలు కల్పించేందుకు గీతం కట్టుబడి ఉందన్నారు. సంక్లిష్ట ఆరోగ్య, శాస్త్రీయ సమస్యల పరిష్కారానికి బహుళ విభాగాల పరిశోధనా విధానాలను అవలంబించాలని విద్యార్థులు, పరిశోధకులకు సూచించారు.
సెమినార్‌లో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పదార్థ విజ్ఞానశాస్త్రం, ఔషధ రసాయన శాస్త్రం, జీవ పరిశోధనలలో తాజా పరిణామాలపై నిపుణుల ఉపన్యాసాలు, చర్చల ద్వారా అవగాహన పెంపొందించుకున్నారు. కార్యక్రమాన్ని రసాయన శాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ గౌసియా బేగం, డాక్టర్ ఎ. రత్నమాల సమన్వయం చేశారు.

## భవిష్యత్ ఓటరు జాబితాకు పునాదిగా ఎస్ఐఆర్

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి




**పటాన్చెరు(గుమ్మడిదల), జులై 14(సీకే న్యూస్ ప్రతినిధి):**భవిష్యత్ ఓటరు జాబితా పారదర్శకంగా, సమగ్రంగా ఉండేందుకు చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ కీలకమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా ఆయన స్థానిక ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని స్వయంగా సందర్శించి నిర్వహణను పరిశీలించారు. అర్హులైన ఒక్క ఓటరికి కూడా ఇబ్బందులు తలెత్తకుండా, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి వివరాల సేకరణ చేపట్టాలని ఎన్నికల అధికారులకు సూచించారు.

అలాగే ప్రజలు కూడా అధికారులకు పూర్తి సహకారం అందిస్తూ అవసరమైన పత్రాలు, వివరాలను సమయానికి సమర్పించాలని కోరారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అందరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, దానిని ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో రెండు గడ్డివాములు దగ్ధం

- బాధితులు గుగులోతు వెంకట్రాం నాయక్ జెత్రాశీనాయక్



**గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలో ఉన్న గారకుంట తండ గ్రామానికి చెందిన గుగులోతు వెంకట్రామ్ నాయక్ గుగులోతు జెత్రాశీనాయక్ గల రెండు గడ్డివాములు విద్యుత్ అధికారులు సమీపనా ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర విద్యుత్ పనులు చేస్తున్న నేపథ్యంలో షార్ట్ సర్క్యూట్ అయి రెండు గడ్డివాముల మీద పడి రెండు గడ్డివాములు దగ్గం మయ్యాయి అని బాధితులు వెంకట్రాం నాయక్ చెందిన 350 మెషిన్ గడ్డి కట్టలు మరియు మోటార్ పైపులు స్టార్టర్ పూర్తిగా దగ్గమయాయని బాధితులు గుగులోతు వెంకట్ రామ్ నాయక్ అన్నారు వాటి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని కరువు సమయంలో గడ్డివాములు దగ్గమై పశు వులకు మేత లేకుండా అయ్యాయని ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఆ కుటుంబ సభ్యులు లబోదిబోమంటున్నారు విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి కొంతమేర నష్టపరిహారం చెల్లించాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు

## 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన - తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు..



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు గద్వాల మరియు అలంపూర్ నియోజకవర్గం లో 33/11ఎజ సబ్ స్టేషన్ లను ప్రారంభించడం జరిగింది..

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు గారు, మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి గారు, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మల్లు రవి గారు, ఏఐసీసీ కార్యదర్శి శ్రీ డా. సంపత్ కుమార్ గారు, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గారు, ఎమ్మెల్యే వంశీ కృష్ణ గారు, ఎమ్మెల్యే శంకర్ గారు, విష్ణువర్ధన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు--మేకల అభివృద్ధి సంస్థ చైర్పర్సన్ శ్రీమతి సరిత తిరుపతయ్య గారు, గద్వాల జిల్లా డీసీసీ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి గారు, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ దొడ్డప్ప గారు, గద్వాల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు గారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అదేవిధంగా వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

"ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం -- గ్రామీణ అభివృద్ధి, నిరంతర విద్యుత్ సరఫరాకు మరో ముందడుగు."అని కొనియాడారు

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్
- ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను జిల్లాలో వేగవంతం చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని విజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.



**సీకే న్యూస్ కొల్చారం నర్సాపూర్:**మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో ఎస్ ఐ ఆర్ ను తాసిల్దార్ ఎంపీడీవోతో కలిసి బిఎల్వోలు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ బూత్ స్థాయిలో ఫారాల పంపిణీ, స్వీకరణ, డేటా ఎంట్రీ పురోగతిపై ఆరా తీశారు.

ఫారాలు పంపిణీ చేయడం మాత్రమే కాకుండా, పూర్తిగా పూరించిన దరఖాస్తులను తిరిగి సేకరించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ఇంటింటికీ వెళ్లి ప్రతి కుటుంబాన్ని సంప్రదించాలని, ఒక కుటుంబంలో ఒక సభ్యుడి మ్యాపింగ్ పూర్తయితే మిగిలిన అర్హులైన సభ్యులందరికీ మ్యాపింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇంకా ఫారాలు సమర్పించని కుటుంబాలను గుర్తించి, ప్రత్యేకంగా తిరిగి సంప్రదించాలన్నారు.

మరణించిన, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేసి, నిబంధనల ప్రకారం ముందుకెళ్లాలన్నారు.

బిఎల్ఓలు ఓటర్లతో మర్యాదగా వ్యవహరించి, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు అవసరమైన సహాయం అందించాలని సూచించారు.

ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, బిఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

**సీకే న్యూస్ ప్రతినిధి** ఇచ్చోడ మండలం ముఖరా (బి) గ్రామానికి చెందిన మోహితే పూజా -సంతోష్ దంపతుల కుమార్తె శివాంగి తలసేమియా వ్యాధితో బాధపడుతోంది. గత ఆరు నెలల క్రితం బాధితురాలి చికిత్స నిమిత్తం జిల్లా కలెక్టర్ రాజర్షిషా రూ. 50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

బెంగళూరులో బాలికకు బోన్ మ్యారో మార్పిడి ఆపరేషన్ విజయవంతంగా పూర్తయి పూర్తిగా కోలుకుంది. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ అయిన బాలిక తండ్రి, కుటుంబ సభ్యులు కలెక్టర్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం ప్రాంగణంలో శాలువాతో సన్మానించారు.



## మత్తేపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మత్తేపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ (జవీ=ఖీ) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను గ్రామ సర్పంచ్ శ్రీమతి కంచం ద్రౌపది కోటేశ్వరరావు చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

సంకెళ్ల పద్మ: 65,000/-,
తిరుపతి భారతమ్మ: 55,000/-,
పిన్ని పూజిత ఖ% రాము:30,000/-,
రేడుపొంగు సామ్రాజ్యం: 10,000/-

ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క కి లబ్ధిదారులు, గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అవసరమైన కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తున్నాయని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## గుడిసెలు లేని గ్రామాలే తీర్చిదిద్దటమే లక్ష్యం

- మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు వెంటనే మొదలుపెట్టాలి
- నిజమైన అర్హులను గుర్తించి ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇందిరమ్మ ఇల్లు అందించాలి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్
- ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి అర్హులైన కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు

**సీ కే న్యూస్ కొల్చారం నర్సాపూర్ :**మెదక్ జిల్లాకొల్చారం మండలం కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని హౌసింగ్ పీడీ మాణిక్యం తాసిల్దార్ శ్రీనివాస చారి ఎంపీడీవో రహీం మున్నీసా బేగం, సర్పంచ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

ముందుగా రెండో విడతలో ప్రాధాన్యతనిచ్చే గుడిసెల ధ్రువీకరణ, మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, రెండో విడత లబ్ధిదారుల ఎంపిక సంబంధిత వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో పారదర్శకత, జవాబుదారీతనం, వేగం ఉండేలా అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమయానికి పూర్తి చేసే దిశగా సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. మొదటి విడతలో మంజూరై సంవత్సరం కావస్తుందని ఇప్పటికీ ప్రారంభించని లబ్ధిదారుల విషయంలో ఇండ్లు మొదలుపెట్టే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రెండో విడత కూడా జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం మంజూరు అవుతుంది కాబట్టి మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం లక్ష్యాలను సాధించాలన్నారు. జిల్లాలో మొదటి విడతలో 9వేల ఇండ్లు మంజూరు కాగా ఇందిరమ్మ ఇండ్ల పురోగతి 83% పూర్తయిందని ఇప్పటివరకు 1700 ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకుని గృహప్రవేశం చేయడం జరిగిందన్నారు. 2400 ఇండ్లు స్లాబ్ పూర్తి చేసుకుని ఫెన్సింగ్ దశలో ఉన్నాయన్నారు 650 ఇండ్లు రూమ్ లెవెల్లో ఉన్నాయన్నారు. 1400 ఇండ్లు బేస్ మెంట్ లెవెల్లో ఉన్నాయన్నారు మిగతా ఇండ్లు పునాది దశలో ఉన్నాయని తెలిపారు ఇప్పటివరకు 1600 ఇండ్లు లబ్ధిదారులు ఇంకును మొదలుపెట్టలేదని త్వరితగతిన మొదలుపెట్టే విధంగా అవగాహన కల్పించాలన్నారు. దారిద్య రేఖకు దిగువన ఉండి నిరుపేద కుటుంబాల వారికి మహిళా సంఘ గ్రూపుల ద్వారా రుణాలు మంజూరు చేసి ఇండ్లు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పథకంలో భాగంగా జిల్లాలో గుడిసెల సర్వే పూర్తయిందని తెలిపారు. గుడిసెల్లో నివాసం ఉండే వారికి మొదటి ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం లక్ష్యాలకు అనుగుణంగా. ముందుకు సాగే విధంగా అధికారుల కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ నాటు సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

- ఎక్సైంజ్ సబ్ ఇన్స్పెక్టర్ దివ్య



**హుజూర్నగర్ సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు.** హుజూర్నగర్ ఎక్సేంజ్ స్టేషన్ పరిధిలో ఉన్న పాలకీడు మండలం శూన్యం పాడు తండా గ్రామానికి చెందిన రమావత్ రాముడు అను వ్యక్తి తన బజాజ్ పల్సర్ వాహనంపై అక్రమ నాటు సారాను తరలిస్తుండగా ఎక్సైంజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దివ్య ఆధ్వర్యంలో ప్రత్యేక గాలింపు చేసి పట్టుకోవడం జరిగింది అట్టి బజాజ్ పల్సర్ వాహనంను సీజ్ చేసి ఎనిమిది లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేయడమైనదని ఎక్సైంజ్ అధికారి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దివ్య అన్నారు

## తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని ని ఘనంగా సన్మానించిన

జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కర్.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ు+20 క్రికెట్ లీగ్ తొలి ఎడిషన్లో రన్నరప్గా నిలిచి ఖమ్మం జిల్లాకు గర్వకారణంగా నిలిచిన "అన్విత ఖమ్మం ఏసెస్" జట్టు తొలిసారిగా ఖమ్మం నగరానికి విచ్చేసిన సందర్భంగా నిర్వహించిన ఘన విజయోత్సవ ర్యాలీలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పాల్గొని ఖమ్మం లక్ష్మీనరసింహ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్ గౌడ్, పాల్గొని నందిని గారిని ఘనంగా సన్మానించి, టీమ్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో... జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బిచ్చల అన్వేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ తదితరులు సన్మానించారు.

## 24వ వార్డు తెలుగు పేట కాలనీలో స్ట్రీట్ లైట్ల సమస్యకు పరిష్కారం



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** 24వ వార్డు తెలుగు పేట కాలనీలో స్ట్రీట్ లైట్లు సక్రమంగా వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిసిస్ట్రీట్ లైట్లు తిరిగి సక్రమంగా వెలిగేలా మున్సిపల్ లైన్మెన్ తో రిపేర్ దగ్గర ఉండి చేయించడం జరిగింది.

ప్రజల సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందించిన 24 వ వార్డు గౌరవ కౌన్సిలర్ శ్రీ గువ్వల గోపాల్ గారికి, గారికి, కాలనీ వాసులు హృదయపూర్వక ధన్యవాదాలు. తెలపడం జరిగింది

# ుం+20 రన్నరప్ "అన్విత ఖమ్మం ఏసెస్" జట్టును అభినందించిన చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ుం+20 క్రికెట్ లీగ్ తొలి ఎడిషన్‌లో రన్నరప్‌గా నిలిచి ఖమ్మం జిల్లాకు గర్వకారణంగా నిలిచిన "అన్విత ఖమ్మం ఏసెస్" జట్టు తొలిసారిగా ఖమ్మం నగరానికి విచ్చేసిన సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తనయుడు సహేంద్ర విక్రమాదిత్య మల్లు. జట్టు సభ్యులను అభినందించారు.

ఈ సందర్భంగా చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్ పాల్గొని "అన్విత ఖమ్మం ఏసెస్" జట్టు సభ్యులను శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఖమ్మం జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో.. మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, క్రీడాభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణతోనే ప్రజల ఆరోగ్యం

- ఉప సర్పంచ్ రఫీ,
- నక్షత్రాల వారీగా మొక్కలు నాటిన అధికారులు ప్రజా ప్రతినిధులు



జులై 14 (సీ కే న్యూస్) చేగుంట:సీఎంఆర్ కాలనీలో చేగుంట ఉప సర్పంచ్ రఫీ ఆధ్వర్యంలో చేగుంట పట్టణ కేంద్రంలోని

సిఎంఆర్ కాలనీ లోని హనుమాన్ దేవాలయంలో వన మహోత్సవ కార్యక్రమం మంగళవారం నాడు వేణుగోపాల శర్మ పంతులు, శ్రీ ఆంజనేయస్వామి వారికి అత్యంత భక్తిశ్రద్ధలతో విశేష పూజలు జరిపించారు. ఈ పవిత్ర పూజా కార్యక్రమానికి చేగుంట తహసీల్దార్ బల్ లక్ష్మి, ఎంపీడీఓ చిన్న రెడ్డి, సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఉపసర్పంచ్ రఫీలతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులందరూ హాజరై స్వామివారి దివ్య మంగళ హారతులు, తీర్థప్రసాదాలను స్వీకరించి, వేద పండితుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం ఉపసర్పంచ్ రఫీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నక్షత్రాల వన మహోత్సవం' కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో 27 రకాల నక్షత్రాల పేరుతో ఉన్న ప్రత్యేకమైన మొక్కలను మండల అధికారులు, చేగుంట పాలకవర్గం, గ్రామస్తులు నాటారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు సైతం ఎంతో ఉత్సాహంగా పాల్గొని, వారి వారి జన్మ నక్షత్రాల ప్రకారం మొక్కలను నాటారు. అనంతరం ఎంపీడీఓ చిన్నా రెడ్డి మాట్లాడుతూ.. గతంలో తాము కామారెడ్డిలో ఉన్నప్పుడు ఏర్పాటు చేసిన 'రాశి వనం' తరహాలోనే ఇక్కడ కూడా నక్షత్ర వనాన్ని అద్భుతంగా తీర్చిదిద్దినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఆలయ ప్రాంగణంలో చిన్నపాటి వాకింగ్ ట్రాక్, ప్రహరీ గోడ ఏర్పాటు చేసుకుంటే భక్తులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని సూచించారు. అలాగే హరితహారంలో భాగంగా మండలంలో ప్రతి ఇంటికీ ఆరు మొక్కలు అందజేస్తున్నామని, వాటిని కూడా ప్రజలు బాధ్యతగా పెంచాలని కోరారు. అనంతరం ఉపసర్పంచ్ మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ.. "ఉదయం లేచింది మొదలు మనకు కూరగాయలు, నీరు, ప్రాణవాయువు కావాలి. వీటన్నింటికీ చెట్లే మూలాధారం. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి నియోజకవర్గంలో కోట్ల మొక్కలు నాటడాన్ని ఒక లక్ష్యంగా పెట్టుకోవాలి" అని పిలుపునిచ్చారు. అలాగే పర్యావరణ రక్షణకు, మానవ మనుగడకు చెట్లే ప్రాణాధారమని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని ఆ భగవంతుడిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బాలలక్ష్మి, ఎంపీడీవో చిన్నారెడ్డి, ఏపీఓ శ్వేత, చేగుంట గ్రామ సర్పంచ్ సంద్రుగు సతీష్ స్రవంతి, ఉప సర్పంచ్ మొహమ్మద్ రఫీ, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామచంద్రం, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ ప్రదం చేశారు.

# స్వర్ణకార సంఘానికి బీఆర్ఎస్ నేతల సత్కారం

- నాడు పువ్వాడ హయాంలోనే స్వర్ణకారుల అభ్యున్నతి



సి కె న్యూస్ ప్రతినిధి:ఖమ్మం నగర స్వర్ణకార సంఘ ఎన్నికలో మూడోసారి ఘన విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యులను మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం అధ్యక్షుడిగా బీఆర్ఎస్ పార్టీ 34వ డివిజన్ అధ్యక్షుడు బీఆర్ఎస్ గౌరోజు వసంతబాబు, ప్రధాన కార్యదర్శిగా కోటగిరి నాగేశ్వరరావు, కోశాధికారిగా బ్రహ్మోజీ ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వసంత బాబు మాట్లాడుతూ గత మూడు పర్యాయాలుగా స్వర్ణకారుల సంక్షేమానికి కృషి చేశామని బ్రహ్మం గారి కళ్యాణ మండపం పునర్నిర్మాణం పేద స్వర్ణకారుల వివాహాలకు పుస్తెలు బహుకరణ, ఆర్థిక సహాయ సహకారాలు వంటి కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో చిన్న స్వర్ణకారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, 50 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు మంజూరు చేయించామని చెప్పారు. ప్రస్తుతం కార్పోరేట్ సంస్థల ప్రభావంతో చిన్న స్థాయి స్వర్ణకారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, గుండాల కృష్ణ, మెంతుల శ్రీశైలం, మాటేటి నాగేశ్వరరావు, పసుమర్తి రామ్మోహన్ రావు, కొత్త వెంకటేశ్వరరావు, కనకం భద్రయ్య, బోజడ్ల రామ్మోహన్, యర్రా అప్పారావు, మాటేటి కిరణ్, మిట్టపల్లి రవి, తోట రమేష్, దడాల రఘు, అద్దంకి శివ, బొల్లేపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గిరిజన సంప్రదాయ తొలి సీతలపండుగ



పోలీస్ కానిస్టేబుల్ శ్రీను నాయక్ ఇంద్ర దంపతులు

గరిడేపల్లి సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు మండల పరిధిలో ఉన్న గారకుంట తండ గ్రామంలో అంగరంగ వైభవంగా గిరిజన సంప్రదాయ తొలి సీతలా పండుగ ఘనంగా నిర్వహించామని గ్రామ ప్రభుత్వ ఉద్యోగులు పోలీస్ కానిస్టేబుల్ శ్రీను నాయక్ ఇంద్ర దంపతులు అన్నారు వారి స్వగ్రామంలో సితల పండుగ కార్యక్రమంలో గ్రామస్తులతో పాల్గొని అంగరంగ వైభవంగా గిరిజన పాటలు పాడుతూ గిరిజన నృత్యాలతో ఏడుగురు అమ్మవార్లకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఆషాడ మాసం చాందిని రాత్ అమావాస్య రోజు ఈ సితల పండుగ నిర్వహించుకోవడం చాలా మంచి శుభనామమని గ్రామంలో పాడిపంటలు పశుసంపద పెళ్లికాని యువతీ యువకులకు పెళ్లిళ్లు కావాలని గ్రామంలో యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు రావాలని గ్రామం పై ఆ శీతల పరమేశ్వరి బొడ్రాయి తల్లి ఏడుగురు సితల అమ్మవారు ఆశీస్సులు ఉండాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్ఎంపీ,పిఎంపీ బలోపేతానికి పారదర్శక నాయకత్వం అవసరం

- కమిటీ సభ్యులు భూక్యా వెంకన్న



సి కే న్యూస్, పెద్దవంగర : మండలంలోని ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులను యూనియన్ బలోపేతం పేరుతో ఏకం చేసిన అధ్యక్షుడు, చివరకు వారి ప్రయోజనాల కంటే తన స్వలాభానికే ప్రాధాన్యత ఇచ్చాడని భూక్యా వెంకన్న కమిటీ సభ్యులు మంగళవారం రోజున మీడియా సమావేశంలో ఆరోపించారు.ఆర్ఎంపీల సమస్యలను పరిష్కరించడం, వారి హక్కుల కోసం పోరాడడం, ప్రభుత్వ అధికారులతో చర్చలు జరపడం వంటి బాధ్యతలను విస్మరించి, సభ్యుల ఐక్యతను వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నాడని వారు పేర్కొన్నారు.యూనియన్ సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల సభ్యుల్లో అసంతృప్తి నెలకొందని తెలిపారు. ఇకపై యూనియన్ పారదర్శకంగా పనిచేయాలని, సభ్యుల సంక్షేమానికే ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు.అయితే, ఈ ఆరోపణలపై యూనియన్ అధ్యక్షుడి స్పందన ఇంకా అందుబాటులోకి రాలేదు.

# చిత్ర నక్షత్ర మొక్క నాటిన, పట్టణ సర్పంచ్ దంపతులు

ప్రతి పౌరుడు చెట్టు నాటాలి





జులై 14 (సీ కే న్యూస్) చేగుంట చేగుంట సర్పంచ్ దంపతులు పట్టణ కేంద్రంలోని సీఎంఆర్ కాలనీ సమీపంలో గల హనుమాన్ దేవాలయం వద్ద ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నక్షత్రాల వన మహోత్సవం' కార్యక్రమంలో పాల్గొన చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ దంపతులు వారు మాట్లాడుతూ మొదట హనుమాన్ దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల నుండి ఆశీర్వచనాలు పొందుకున్నారు అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 27 రకాల నక్షత్రాల మొక్కలలో, తమ జన్మ నక్షత్రానికి సంబంధించిన మొక్కను సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ దంపతులు ఎంతో భక్తిశ్రద్ధలతో మొక్క నాటారు,

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా మిత్రుల బృందం పాల్గొన్నారు.

# పార్థివదేహానికి పూలమాల వేసి,నివాళులర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్



- శ్రీమతి శ్రీ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఈరోజు గద్వాల పట్టణంలోని 25.వ వార్డు లో దౌలన్న అనారోగ్యంతో మృతి చెందారు .. విషయం తెలుసుకొని శ్రీమతి శ్రీ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్ గారు మున్సిపల్ వైస్ చైర్మన్. దీ.శంకర్ గారు వారి స్వగృహానికి వెళ్లి,ఆయన ప్రార్థివదేహానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు...

ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ మోహన్ యాదవ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. బంగి సుదర్శన్.మోసిన్. ఎల్లప్ప. నరహరి గౌడు. మహేష్. ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# చిన్నమండవ గ్రామంలోలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొందిన బాధితులకు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ (సిఎంఆర్ఎఫ్) చెక్కులను చిన్నమండవ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు.

గ్రామానికి చెందిన దారెల్లి లాజరుకు రూ.26,000, పర్సగాని అయోధ్యకు రూ.30,000, పర్స గాని ఆశ్రితకు రూ.29,000, గుండ్ల కిషోర్కు రూ.34,000, కాశీమాల భూలక్ష్మికి రూ.27,000 చొప్పున చెక్కులను అందజేశారు. వీరు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోగా, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసుతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైంది.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, క్లిష్ట సమయంలో బాధితులకు ఆర్థిక సహాయం అందేలా చొరవ తీసుకుని సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అండగా నిలుస్తూ పేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో భరోసానిస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తంగిరాల మాధవి, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు పర్సగాని వెంకటరాములు, మండల సేవాదళ్ అధ్యక్షుడు పర్చగాని సతీష్, వార్డు సభ్యులు కాశీమాల కిరణ్, గుండ్ల అనిల్, గుండ్ల కళ్యాణి, చింతాల శ్రీనివాస్, కాశీమాల అశోక్, మొగిలి వెంకటేశ్వర్లు, కొండమీద నాగరాజు, నరసింహారావు, వెంకటేశ్వరులు, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీలో కొత్త పైప్ లైన్ ద్వారా మున్నేరు నీటిని ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ పర్స రామచంద్రరావు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో ఆర్ సీఎం చేర్చి వెనకభాగంలోని ఎస్సీ కాలనీలో ని కాశీమాల దావీదు దొడ్డి లోని 9 కుటుంబాలు కొత్త పైపు లైను వేసి మునేటి నీళ్లు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ పర్సా రాంచందర్రావు , ఉప సర్పంచ్ శ్రీమతి తంగిరాల మాధవి గ్రామ సర్పంచ్

మరియు ఉపసర్పంచ్ కు అభినందనలు తెలియజేసిన ఎస్సై కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది దితరులు పాల్గొన్నారు .

# నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ మల్లు రవి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన గద్వాల ఎమ్మెల్యే గారు...



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల నియోజకవర్గం లోని మల్దకల్ మండలం పరిధిలోని కుర్తి రావులచెరువు గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవ విచ్చేసిన సందర్భంలో మాజీ డిసిసి అధ్యక్షుడు, జిల్లా సీనియర్ నాయకుడు పటేల్ ప్రభాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారి నేతృత్వంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి, మంత్రివర్యులు గార్లు సమక్షంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి గారి జన్మదిన సందర్భంగా భారీ కేకును కట్ చేసి ఎమ్మెల్యే గారు ఎంపీ గారు కేకును తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ROFR భూములను భూభారతి పోర్టల్ లో అవకాశం కల్పించడం పై ఆదివాసులు హర్షం

**పూనేం సందీప్ కుమార్ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు**

సికే న్యూస్ గంగారం (ప్రతినిధి : దుర్గం మురళి
మహబూబాబాద్/కొత్తగూడ ::::ఎన్నో ఏళ్లుగా జల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసులు పోరాటం చేస్తే వారి భూములపై హక్కులు కల్పించబడ్డాయి. ఈ పోరాటంలో ఎందరో ఆదివాసులు అమరులయ్యారు అటవీ భూములపై ఆదివాసీల హక్కుల కోసం అటవీ హక్కుల గుర్తింపు-చట్టం 2006 వచ్చిందని దీని ద్వారా దేశవ్యాప్తంగా ఆదివాసులు సాగు చేసుకుంటున్న అటవీ భూములకు హక్కు పత్రాలు ఇచ్చిన వాటికి ఎటువంటి రుణాలు లేకపోవడంతో ఆదివాసి రైతులు సాగుకు ఇబ్బందులు పడ్డారు.

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ లో =ాఖీ= భూములకు భూభారతిలో చోటు కల్పించడంతో ఆదివాసులు సాగులో ఉన్న =ాఖీ= భూములకు పూర్తి హక్కులు వచ్చాయని దీనితో ఆదివాసీ రైతులు బోర్లు, బావులు,కరెంటు,బ్యాంకు రుణాలు, =ాఖీ= పట్టా కలిగిన ఆదివాసి రైతులు యొక్క వివరాలు తప్పుగా ముద్రణ అయినట్లయితే మార్చుకోవాల్సిందిగా ఆకాశం ఉంటుందని ఈ అవకాశాన్ని ఉమ్మడి కొత్తగూడ మండలంలో ఉన్న ఆదివాసి రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుడుం దెబ్బ నాయకులు అన్నారు.ఆదివాసి రైతులు సాగు చేసుకుంటున్నా =ాఖీ=



భూముల వివరాలు భూభారతి పోర్టల్ లో చేర్చేందుకు కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వనికి యావత్ ఆదివాసీ తరుపున ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.

పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవించే ఆదివాసీ రైతులకు ప్రభుత్వం స్పందించి గిరివికాసం పథకశీ లో ×ుణూ ద్వారా బోర్లు వేసేలా ప్రభుత్వం చొరవ చూపాలని తుడుం దెబ్బ నాయకులు డిమాండ్ చేశారు.కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల నాయకులు మల్లెల సారయ్య ఈసం వెంకన్న ఇర్ప రవి గట్టి నరేందర్ ఈసం రంగ రావు రేగా శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ లో స్వీకరించిన ఫారాలను నిర్ణీత గడువులోగా డిజిటైజేషన్ చేయాలి



**ఓటర్ల ఎన్యుమరేషన్ ఫామ్ లను సకాలంలో బీఎల్ఓ లకు అందజేయాలి**

**ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను సకాలంలో తిరిగి స్వీకరించి, నిర్ణీత గడువులోగా వాటి డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో శివాలయం వీధిలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బూత్ స్థాయిలో ఫారాల పంపిణీ, స్వీకరణ, డేటా ఎంట్రీ, డిజిటలైజేషన్ పనుల పురోగతిని తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఫారాలు పంపిణీ చేయడమే కాకుండా వాటిని పూర్తిగా పూరింపజేసి తిరిగి స్వీకరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఒక్కో ఫారం డేటా ఎంట్రీకి ఎక్కువ సమయం పడుతున్న ప్రాంతాల్లో అవసరమైన అదనపు సిబ్బందిని వినియోగించి పెండింగ్ తగ్గించాలని అన్నారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి, ఒక కుటుంబంలో ఒకరి మ్యాపింగ్ పూర్తయితే మిగిలిన అర్హులైన సభ్యులందరికీ కూడా మ్యాపింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేసి తగిన ఫాలోఅప్ చర్యలు చేపట్టాలని తెలిపారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు తదితర వర్గాల ఓటర్లకు బీఎల్ఓలు అవసరమైన సహకారం అందించి ఫారాలు సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలంటే స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్ఏలు, వాలంటీర్ల సహకారాన్ని వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్యుమరేషన్ పత్రాలలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు, బీఎల్ఓలు తమ పోలింగ్ కేంద్రాల పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి వంద శాతం ఫారాల పంపిణీ, సేకరణ పూర్తి చేయాలని, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, సూపర్వైజర్లు ప్రతిరోజూ బీఎల్ఓల పనితీరును సమీక్షిస్తూ అవసరమైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు.ఈ నెల 24వ తేదీలోగా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉన్నందున, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ తనిఖీలో కూసుమంచి తహసీల్దార్ సైదులు, సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో గౌరవం

- దినచర్యలో విద్య, క్రీడలకు సమప్రాధాన్యత ఇవ్వాలి
- విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలి
- కూసుమంచి మండలం గట్టుసింగారంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం చదువుతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని, విద్యార్థినులు సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి పెట్టి విద్యతో పాటు క్రీడలను దినచర్యలో భాగంగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం గట్టు సింగారం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, పాఠశాలలోని వివిధ విభాగాలను పరిశీలించారు. వంట గదిని తనిఖీ చేసి విద్యార్థినులకు అందిస్తున్న ఆహార నాణ్యత, మెనూ అమలు, ప్రతిరోజు వండుతున్న భోజన పదార్థాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వండుతున్న ఆహార పదార్థాల నిల్వ, కూరగాయాల నాణ్యత చూశారు. వంటశాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని, మెనూ ప్రకారం షాష్టికాహారం అందించాలని, నాణ్యమైన కూరగాయలను ఎప్పటికప్పుడు తాజావి వండాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థినులకు విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అన్నారు. పాఠశాలలోని విద్యార్థినులతో ఏమైనా సమస్యలు ఉన్నాయా ధైర్యం గా చెప్పండని కలెక్టర్ ఆరాతీశారు. పాఠశాలలో గ్రౌండ్ వాటర్ ఇబ్బందితో నీటి సమస్య ఉందని వివరించారు. తక్షణమే స్పందించి కలెక్టర్ ఆర్.డబ్యూ.ఎస్, గ్రౌండ్ వాటర్ అధికారులను చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



కంప్యూటర్ గది, తరగతి గదులు, ఇతర గదులను పరిశీలించి వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, విద్యార్థినులకు విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సాహం అందించేందుకు ప్రతి కేజీబీవీలో క్రీడా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో విద్యార్థినులు ప్రతిరోజూ కనీసం రెండు గంటలు ఆన్‌లైన్ తరగతులను ఆసక్తితో నేర్చుకోవాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి మాక్ టెస్టులు నిర్వహించి, విద్యార్థినుల ప్రతిభను అంచనా వేయాలని తెలిపారు. ప్రాథమిక అంశాల్లో నైపుణ్యం పెంపొందించుకోవడం భవిష్యత్‌లో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చదివితేనే ఏదైనా సాధ్యం అవుతుందని, నిరంతర సాధనతో ఏ రంగంలోనైనా నైపుణ్యం సాధించవచ్చు అని విద్యార్థినులకు కలెక్టర్ గారు సూచించారు. చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, విద్యార్థినులు సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదువుపై దృష్టి పెట్టాలన్నారు. మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు విద్య, క్రీడలను దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థినులను తమ సొంత పిల్లలుగా భావించి, వారి చదువులో అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలో కూసుమంచి తహసీల్దార్ సైదులు, ఎంఈవో వీరయ్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే కాంక్రీట్ భవనాలు రన్ వే కాదు, ప్రజల ఆరోగ్యం రైతులు గౌరవం ముఖ్యం.

- సామాజిక కార్యకర్త పండి. కాళీబాబు.



కవిటి సికే న్యూస్ జూలై14:అభివృద్ధి అనేది ప్రజల కోసం ఉండాలి తప్ప ప్రజలనే పక్కన పెట్టే వ్యవహారం కాకూడదు అని సామాజిక కార్యకర్త పండి.కాళీ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్దానం పేరు వినగానే ప్రపంచానికి తెలిసేది విమానాశ్రయం కాదు"కిడ్నీ వ్యాధులతో కన్నీళ్లు పెట్టుకున్న వేలాది కుటుంబాలు"అని ఉద్దాన ప్రాంతంలో విమానాశ్రయం అవసరం లేదని ఎవరూ చెప్పడం లేదు,కానీ దాని ప్రాధాన్యత ఏమిటి, ఎంతవరకు?అనే ప్రశ్నకు సమాధానం కావాలి. విమానాశ్రయం అభివృద్ధికి ఒక సూచికే కావచ్చు,కానీ ప్రజల ఆరోగ్యం జీవనోపాధి కంటే ఏ మౌలిక సదుపాయం పెద్దదేమి కాదు.విమానాశ్రయం నిర్మిస్తే అభివృద్ధి వస్తుందని చెబుతున్న ప్రభుత్వం, అభివృద్ధి అంటే "కాంక్రీట్ భవనాలు,రన్ వే"మాత్రమే కాదు ప్రజల ఆరోగ్యం,రైతుల గౌరవం,యువతకుఉపాధి,నాణ్యమైన విద్య- వైద్యం,త్రాగు నీరు ఇదే నిజమైన అభివృద్ధికి పునాదులు. ఉద్దానం ప్రాంతంలో ఇప్పటికీ చాలా గ్రామాల్లో చాలామంది కిడ్నీవ్యాధితో జీవన పోరాటంచేస్తున్నారు.రైతులు పంటలకి గిట్టుబాటు ధర లేక అప్పులు పాలవుతున్నారు, స్థానికంగా ఉపాధి లేక వలసలు పోతున్నారు.చాలా గ్రామాల్లో త్రాగునీరు వైద్యం ఇంకా పూర్తి స్థాయిలో అందుబాటులోనే లేవు.ప్రభుత్వం మొదట ప్రజల ఆరోగ్య భద్రతకు బలమైన పునాది వేసి తరువాత విమానాశ్రయాలు కట్టినా ప్రజలు మరింత సంతోషిస్తారని కాళీబాబు పేర్కొన్నారు.

# జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పైలా శ్రీనివాస్.



పరవాడ సికే న్యూస్ జూలై 14: చేపలవేట కు వెళ్లి గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలు ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పడానికి మంగళవారం విశాఖపట్నం విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి వైసిపి రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాస్ విశాఖపట్నం విమానాశ్రయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వై ఎస్ జగన్మోహన్ రెడ్డి తో సర్ జరుగుతున్న తీరు, పార్టీ సంస్థాగత కమిటీలు వెరిఫికేషన్ ప్రక్రియ విజయవంతంగా జరుగుతున్నట్లు తెలిపారు.ఈ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని,పేద నిరుపేద కుటుంబాలకు పార్టీ అండగా ఉండాలని మాజీ సీఎం సూచించారు.ఈ కార్యక్రమంలో పైలా సాయి అప్పలనాయుడు, గండి రవికుమార్,బండారు శ్రీనివాసరావులు తదితరులు పాల్గొన్నారు.




## మెగా బర్త్‌డే బాంబ్!

ప్రస్తుతం చిరంజీవి హీరోగా కెరీర్ 158వ సినిమా చేస్తున్నాడు. వాల్తేరు వీరయ్యతో బ్లాక్‌బస్టర్ ఇచ్చిన డైరెక్టర్ కొల్లి బాబీ ఈసారి అంతకుమించిన స్కేల్‌తో ప్లాన్ చేయడంతో.. ప్రాజెక్టుపై భారీ అంచనాలున్నాయి. పొల్లాచ్చిలో సుదీర్ఘ షెడ్యూల్ పూర్తి చేసుకున్న చిత్రబృందం.. ప్రస్తుతం హైదరాబాద్‌లో "అన్‌ఫర్గెటబుల్, ఎక్స్‌ప్లోజివ్" షెడ్యూల్ నిర్వహిస్తోంది. మేకర్స్ ఈ సినిమాను చిరు-బాబీలకు "బ్లడీ బెంచ్‌మార్క్" అని అభివర్ణించడం విశేషం. రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ కంపోజ్ చేస్తున్న భారీ ఫైట్ సీక్వెన్స్‌లో ఈ వయసులోనూ చిరంజీవి స్వయంగా రిస్కీ స్టంట్స్ చేస్తుండటం సెట్స్‌లో హాట్ టాపిక్ అవుతోంది. ఇక సంగీత దర్శకుడు థమన్ ఆగష్టు 22న (మెగాస్టార్ బర్త్‌డే)న రానున్న ఫస్ట్ గ్లింప్స్‌పై హైప్ పెంచేశాడు. ఈసారి మెగాస్టార్‌కి కొట్టే స్కోర్ "మీరు ఎంతైనా ఊహించుకోండి, అంతకు మించే" అంటూ బ్లాక్‌బస్టర్ ప్రామిస్ ఇచ్చేశాడు. "మెగా158 చరిత్ర!! ఆగస్టు 22న కలుద్దాం" అంటూ థమన్ చేసిన క్రిప్టిక్ ట్వీట్‌లోని గన్ ఎమోజీ చూసి ఇది యాక్షన్/మాఫియా జోనర్ కావచ్చని ఫ్యాన్స్ లెక్కలేస్తున్నారు. 'చరిత్ర' అనే పదం బాక్సాఫీస్ చరిత్ర సృష్టిస్తుందన్న ధీమాకు సంకేతమని మరికొందరి విశ్లేషణ. ఈ చిత్రంలో అనశ్వర రాజన్‌తోపాటు నివేదా పేతురాజ్ కూడా కీలక పాత్రలో నటిస్తుండగా, కన్నడ దిగ్గజ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. మెగా బర్త్‌డే రోజున వచ్చే ఈ గ్లింప్స్ ఎలాంటి సర్‌ప్రైజ్‌లు మోసుకొస్తుందో చూడాలి!

## హాట్ స్టార్!




## హారర్ ఖజానాలో బాలీవుడ్ బ్యూటీ!

ఇండియన్ సినిమా అందించిన ఫైనెస్ట్ హారర్ ఫాంటసీల్లో 'తుంబాడ్' స్థానం ప్రత్యేకం. 2018లో వెనిస్ క్రిటిక్స్ వీక్ ఓపెనింగ్ ఫిల్మ్‌గా ఎంపికైన తొలి భారతీయ చిత్రంగా చరిత్ర సృష్టించిన ఈ సినిమా, తొలి విడుదలలో రూ.16 కోట్ల గ్రాస్‌కే పరిమితమైనా, 2024 రీ-రిలీజ్‌లో అఖండ విజయం సాధించి కల్ట్ క్లాసిక్‌గా నిలిచింది. ఇప్పుడు పార్ట్-2పై సంచలన అప్‌డేట్! జూలై 14న సోహమ్ షా అధికారికంగా ఆలియా భట్ ఎంట్రీని ప్రకటిస్తూ -"కొత్త అధ్యాయం మొదలవుతోంది. వెల్‌కమ్ టు తుంబాడ్-2, ఆలియా. ప్రళయ్‌ఆయేగా" అంటూ డిసెంబర్ 3, 2027 విడుదల తేదీని కూడా వెల్లడించాడు. "తుంబాడ్ చూసినప్పటి నుంచీ అది నాలో నిలిచిపోయింది. అంత ఒరిజినల్, ఇమ్మర్సివ్ ప్రపంచంలో భాగం కావడం చాలా స్పెషల్" అని ఆలియా భావోద్వేగం వ్యక్తం చేసింది. సోహమ్ షాతో పాటు నవాజుద్దీన్ సిద్ధిఖీ కీలక పాత్రలో నటిస్తుండగా, ఒరిజినల్‌కు కో-డైరెక్టర్‌గా పనిచేసిన ఆదేశ్ ప్రసాద్ దీన్ని తెరకెక్కిస్తున్నారు. నిర్మాత జయంతిలాల్ గడా "గంగూబాయి కథియావాడీ, ఆర్ఆర్ఆర్ తర్వాత ఆలియాతో ఇది మా మూడో కొలాబరేషన్" అని హర్షం వ్యక్తం చేయడం విశేషం. పెరుగుతున్న కాస్ట్, స్కేల్‌కు తగ్గ కంటెంట్ కూడా తోడైతే -హస్తార్ మైథాలజీ ఈసారి పాన్ ఇండియా స్థాయిలో వండర్స్ చేసినా ఆశ్చర్యం లేదు!



## కింగ్ నెక్ట్స్ 'బొమ్మరిల్లు'!

అఖిల్ అక్కినేని 'లెనిన్' ఘనవిజయంతో కింగ్ నాగార్జున ఎంతో ఊరట చెందాడు. కుమారుడి కెరీర్ కోసం తన ప్రాజెక్టులన్నీ పక్కనపెట్టి లెనిన్‌పైనే దృష్టిపెట్టిన నాగ్, ఇప్పుడు తిరిగి తన మైలురాయి 'కింగ్-100' షూటింగ్‌లో బిజీ కానున్నాడు. తమిళ దర్శకుడు రా.కార్తీక్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం చివరి దశ షూటింగ్‌లో ఉండగా, రెండు కాలాల్లో సాగే కథలో నాగ్ విభిన్న గెటప్‌లలో కనిపించనున్నాడు. రెట్రో లుక్స్ కోసం ఏఐ టెక్నాలజీని వాడుతుండటం, దసరా-2026 కానుకగా విడుదల ప్లాన్ విశేషాలు. పైగా 'నిన్నే పెళ్లాడతా' జోడీ నాగ్, టబు ఏకంగా 28 ఏళ్ల తర్వాత రీయూనైట్ అవుతుండగా, ఈసారి టబు ప్రధాన ప్రతినాయకిగా కనిపించనుండటం మరో ట్విస్ట్! ఇక నెక్ట్స్ లైనప్ విషయానికొస్తే -రజనీకాంత్ 'కూలీ'లో తన పాత్రకు ఆశించిన రెస్పాన్స్ రాకపోవడంతో ఇకపై కేవలం లీడ్ రోల్స్‌కే పరిమితం కావాలని నాగ్ నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగా బొమ్మరిల్లు భాస్కర్ చెప్పిన లైన్‌కు ఫార్మల్ నోడ్ ఇచ్చాడని, ప్రస్తుతం భాస్కర్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేస్తుండగా ఫైనల్ నెరేషన్ తర్వాత తుది నిర్ణయం ఉంటుందని టాక్. గతంలో అఖిల్‌తో 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' హిట్ అందుకున్న భాస్కర్, ఇటీవల 'జాక్'తో డిజాస్టర్ మూటగట్టుకున్నా.. నెలల తరబడి కష్టపడి రాసుకున్న ఈ బలమైన కథ నాగ్‌కు బాగా నచ్చిందట. ఎమోషనల్ స్టోరీటెల్లింగ్‌లో దిట్ట అయిన భాస్కర్ చేతిలో కింగ్ 101వ సినిమా ఎలా ఉంటుందో చూడాలి!

## డైరెక్టర్ వంగ 'విన్నపం'!




రీసెంట్‌గా టాలీవుడ్ నుంచి వచ్చిన టాలెంటెడ్ కాంబోలో డైరెక్టర్ వెంకటేష్ మహా -హీరో సత్యదేవ్‌ల 'రావు బహదూర్' ఒకటి. కేరాఫ్ కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య.. తర్వాత మహా నుంచి వచ్చిన సినిమా ఇది. ఐదేళ్లపాటు స్క్రిప్ట్‌పై కసరత్తు చేసిన మహా ఈ సైకలాజికల్ డ్రామాను తెరకెక్కించగా, మహేష్ బాబు సంస్థ జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పకులుగా వ్యవహరించడం అదనపు ఆకర్షణ. 1968-1991 మధ్య కాలంలో సాగే ఈ కథ, టెర్మినల్ క్యాన్సర్‌తో క్షీణిస్తున్న జమీందారు రామప్పరావు బహదూర్ చుట్టూ అపరాధ భావన, వంశ వారసత్వం, సామాజిక కండిషనింగ్ అనే థీమ్స్‌ను ఆవిష్కరించింది. విడుదలైన చిత్రానికి మిక్స్‌డ్ టాక్ వచ్చినా సినీ ప్రముఖుల ప్రశంసలు మాత్రం ఇంకా కంటిన్యూ అవుతున్నాయి.

తాజాగా సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ తన ఎగ్జైట్‌మెంట్‌ను దాచుకోలేకపోయాడు. "మనం సినిమాను ఎందుకు ప్రేమిస్తామో గుర్తుచేసే అరుదైన చిత్రమిది. నిజమైన సినిమా ప్రేమికులకు నా విన్నపం. ఈ సినిమాకు మీ జీవితంలోని మూడు గంటలు కేటాయించండి. ఆర్థిక పరిమితుల్లోనే మహా ఇంత ప్రెసిషన్‌తో సినిమా తీయడానికి ధైర్యం, సంపూర్ణ నమ్మకం కావాలి. సత్యదేవ్ సెన్సేషనల్. ఆర్భాటాల్లేవు, షార్ట్‌కట్స్ లేవు. కేవలం స్వచ్ఛమైన ఫిల్మ్‌మేకింగ్" అంటూ ఆకాశానికెత్తేశాడు. ప్రముఖ విమర్శకుడు బరద్వాజ్ రంగన్ సైతం దీన్ని "యునీక్, ఒరిజినల్, ఊహాశక్తితో తీసిన సెటైర్" అని కొనియాడటం విశేషం. మౌత్ టాక్‌తో నెమ్మదిగా పుంజుకుంటున్న ఈ 'రావు బహదూర్' -తుంబాడ్ తరహాలో కాలక్రమంలో కల్ట్ హోదా సాధిస్తుందా? అనేది ఆసక్తికరం!

## నాటు టు కాశీ ఘాట్!



ఆర్ఆర్ఆర్‌తో ఆస్కార్ సాధించి చరిత్ర సృష్టించిన రాజమౌళి, తన నెక్ట్స్ మెగా ప్రాజెక్ట్ 'వారణాసి'తో మరోసారి అంతర్జాతీయ అవార్డులే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నాడు. మహేష్‌బాబు, ప్రియాంకా చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో సుమారు రూ.1,400 కోట్ల భారీ బడ్జెట్‌తో శ్రీ దుర్గా ఆర్ట్స్, షోయింగ్ బిజినెస్ బ్యానర్లపై చిత్రం రూపొందుతోంది. ఆర్ఆర్ఆర్ ఆస్కార్ క్యాంపెయిన్, గ్లోబల్ మార్కెటింగ్‌ను దగ్గరుండి నడిపిన రాజమౌళి తనయుడు ఎస్ఎస్ కార్తికేయ, ఆ అనుభవాన్నంతా ఇప్పుడు 'వారణాసి'కి రంగరిస్తున్నాడు. తాజాగా హైదరాబాద్‌లో జరిగిన 'డోన్ట్ ట్రబుల్ ది ట్రబుల్' టీజర్ ఈవెంట్‌లో మాట్లాడుతూ, సరైన మార్కెటింగ్ స్ట్రాటజీ ఉంటే ఆస్కార్ అసాధ్యమేమీ కాదని తేల్చిచెప్పాడు. విడుదలకు నెలముందు హడావుడి ప్రమోషన్లు కాకుండా, బాహుబలి, ఆర్ఆర్ఆర్ తరహాలో మొదటి నుంచే ఇతర మార్కెట్లలో సినిమాను 'సీడ్' చేయాలన్నదే తన ఫార్ములా అని కార్తికేయ స్పష్టం చేశాడు. అందుకే వారణాసి టైటిల్ లాంచ్‌ను అంతర్జాతీయ జర్నలిస్టుల ముందు కూడా ప్రదర్శించారు. ఏప్రిల్ 7, 2027 విడుదల తేదీ కూడా వ్యూహాత్మకమే. ఉగాది, గుడిపడ్వా నుంచి అంబేద్కర్ జయంతి, శ్రీరామనవమి వరకూ సాగే పండుగల విండోను దృష్టిలో ఉంచుకునే దీన్ని ఎంచుకున్నారు. సినిమాలో 20 నిమిషాల రామాయణ ఘట్టం ఉంటుందని కార్తికేయ స్వయంగా వెల్లడించడం, తొలి గ్లింప్స్‌ను యూరప్‌లోని అతిపెద్ద స్క్రీన్ లె గ్రాండ్ రెక్స్‌లో ప్రదర్శించడం.. జక్కన్న గ్లోబల్ విజన్‌కు నిదర్శనం. ఈ పక్కా ప్లానింగ్‌తో తెలుగు జెండా మరోసారి ఆస్కార్ వేదికపై రెపరెపలాడటం ఖాయంగా కనిపిస్తోంది!



## బాలయ్య-రావిపూడి రీలోడెడ్!



నటసింహం బాలకృష్ణ బ్యాక్ టు బ్యాక్ క్రేజీ ప్రాజెక్టులతో దూసుకుపోతున్నాడు. ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఎన్బీకె111 మాస్ యాక్షన్ డ్రామా షూటింగ్‌లో పాల్గొంటున్న బాలయ్య, ఆ వెంటనే కొరటాల శివ కాంబినేషన్‌పై దృష్టి పెట్టనున్నాడు. ఈ రెండూ యాక్షన్ చిత్రాలే కావడంతో ఆ తర్వాత ఒక కూల్ కామెడీ ఎంటర్‌టైనర్ చేయాలని బాలయ్య భావిస్తున్నాడట. అందుకే హిట్ మెషీన్ అనిల్ రావిపూడితో మళ్లీ జట్టుకట్టేందుకు సిద్ధమవుతున్నాడని, 2027 మధ్యనాటికి ఇద్దరూ ఫ్రీ అవుతుండటంతో అప్పుడు షూటింగ్ మొదలుపెట్టి సంక్రాంతి 2028 కానుకగా విడుదల చేసే ప్లాన్‌లో ఉన్నారని టాలీవుడ్ మీడియాలో టాక్ నడుస్తోంది. గతంలో ఈ కాంబోలో వచ్చిన 'భగవంత్ కేసరి' బాలయ్యను సరికొత్తగా ప్రెజెంట్ చేసి భారీ విజయం అందుకున్న సంగతి తెలిసిందే. ఆ సినిమా క్రేజ్ ఎంతంటే -కోలీవుడ్ స్టార్ విజయ్ చివరి చిత్రం 'జననాయగన్'కు ఇదే మూలకథ కావడం విశేషం! ఇదిలా ఉంటే, 2025లో 'సంక్రాంతికి వస్తున్నాం', 2026లో 'మన శంకర వరప్రసాద్ గారు', 2027 సంక్రాంతికి వెంకటేష్‌తో నెక్ట్స్ -ఇలా ప్రతి ఏటా సంక్రాంతి పండక్కి ప్రేక్షకుల ముందుకొస్తున్న రావిపూడి 'సంక్రాంతి స్పెషలిస్ట్'గా తిరుగులేని బ్రాండ్ సృష్టించుకున్నాడు. ఆ వరుసలో 2028 స్లాట్‌ను బాలయ్యతో భర్తీ చేస్తే -భగవంత్ కేసరి స్థాయి మ్యాజిక్ రిపీట్ అవుతుందా? అనేదే ఇప్పుడు ఫ్యాన్స్ చర్చ. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.